# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 152 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 02-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ఆస్ట్రేలియా మంత్రికి స్వాగతం పలికిన నారా లోకేశ్... రేపు కీలక ఒప్పందాలు



భారత సంతతి సైనికురాలికి అమెరికాలో ఘన నివాళి

## నేడు మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం



- పీఎంఓ అధికారిక ప్రకటన విడుదల
- ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- భోగాపురం నుంచి రూ.17,900 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని
- విశాఖలో సెమీకండక్టర్ ప్లాంట్‌తో పాటు పలు విద్యుత్, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**అమరావతి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఏపీలో సుమారు రూ.17,900 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. - మిగతా 2 లో

## ఏపీ ఓటర్ల జాబితాలో భారీ మార్పులు

# 45 లక్షల ఓట్లు తొలగింపు

- ఏపీలో ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- ప్రత్యేక సవరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల ఓట్ల తొలగింపు
- శాశ్వతంగా వలస వెళ్లిన, మరణించిన, డూప్లికేట్ ఓట్లను తొలగించినట్లు వెల్లడి
- పేర్ల నమోదు, అభ్యంతరాలకు ఆగస్టు 30 వరకు అవకాశం
- అక్టోబర్ 3న ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్న ఈసీ




**అమరావతి :** ఏపీలో ఓటర్ల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ అనంతరం దాదాపు 45 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగిస్తూ భారత ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న వారి పేర్లను ఈ జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తొలగించిన ఓట్లలో శాశ్వతంగా చిరునామా మారిన లేదా అందుబాటులో లేని వారు 22.30 లక్షల మంది ఉన్నారు. మరణించిన వారివి 15.22 లక్షల ఓట్లు కాగా, రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు నమోదు చేసుకున్న 7.37 లక్షల మంది ఓట్లను కూడా తొలగించారు. ఈ సవరణ ప్రక్రియను జూన్ 15 నుంచి జూలై 24 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పకడ్బందీగా నిర్వహించారు.ఈ సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలోని మొత్తం 4,16,27,694 మంది ఓటర్లకు గాను 3.71 కోట్ల మంది (89.22%) నుంచి బూత్ లెవల్ అధికారులు ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించారు. - మిగతా 2 లో



## సూపర్ ఎల్ నినో సమయంలో ప్రతి నీటి బొట్టు విలువైనదే

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- పవన్ తో సమావేశమైన నిమ్మల రామానాయుడు
- రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై చర్చించిన నేతలు
- నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్న పవన్

**అమరావతి :** రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న సాగునీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం - మిగతా 2 లో

# పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు



- రూ.4.51లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూ.3.15 లక్షల కోట్లు కేటాయింపు
- ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36,441 కోట్లు

**ఢిల్లీ :** దేశ సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి ఉద్దేశించిన పలు కీలక ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన దాదాపు రూ.4.51 లక్షల కోట్ల భారీ వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు కేంద్ర మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. దేశంలోని రైతులకు నిరంతర ఆర్థిక భరోసా కల్పించే పీఎం-కిసాన్ పథకాన్ని 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.3,15,614 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఈ కేంద్ర ప్రాయోజిత - మిగతా 2 లో

## రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్




- కొత్త రకం డీజిల్‌ను ఆవిష్కరించిన ఆర్మీ చీఫ్
- ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ వినూత్న తరహా డీజిల్ ఆవిష్కరణ
- మైనస్ 42 డిగ్రీల చలిలోనూ సమర్థంగా పనిచేసే ఇంధనం
- స్వదేశీ పరిజ్ఞానంతో సైన్యం, ఆయిల్ కంపెనీల సంయుక్త రూపకల్పన
- హిమాలయాల్లో సైనిక వాహనాల సమర సన్నద్ధత పెంపు
- ఆత్మనిర్భర్ భారత్ దిశగా రక్షణ రంగంలో కీలక ముందడుగు

**ఢిల్లీ :** భారత సైన్యం సరిహద్దుల్లో తన సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకునే దిశగా మరో కీలక మైలురాయిని అధిగమించింది. అత్యంత శీతల, మంచు ప్రాంతాల్లో సైనిక వాహనాల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'ఎక్స్‌ట్రీమ్ వెదర్ గ్రేడ్' డీజిల్‌ను (ఎక్స్‌డబ్ల్యూజీ) ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ శుక్రవారం ఢిల్లీలో ప్రారంభించారు.సాధారణంగా డీజిల్ అత్యంత తక్కువ ఉష్ణోగ్రతల వద్ద గడ్డకట్టి వాహనాల ఫిల్టర్లను మూసివేస్తుంది. అయితే, ఈ నూతన ఎక్స్‌డబ్ల్యూజీ డీజిల్ మైనస్ 42 డిగ్రీల సెల్సియస్ వద్ద కూడా సమర్థంగా పనిచేస్తుంది. బీఎస్-ఎ× ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ఇంధనాన్ని, ప్రస్తుత సైనిక వాహనాల్లో ఎటువంటి సాంకేతిక మార్పులు చేయకుండానే నేరుగా - మిగతా 2 లో

## పోటెత్తుతున్న గోదావరి రెండో ప్రమాద హెచ్చరిక జారీ

- భద్రాచలం వద్ద 48 అడుగులకు చేరుకున్న గోదావరి నీటి మట్టం
- నిండుకుండలా మారిన తెలంగాణలోని జలాశయాలు
- జలాశయాలకు వరద పెరుగుతుండటంతో అప్రమత్తమైన అధికారులు



**భద్రాచలం :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. - మిగతా 2 లో

## నకిలీ నెంబర్ ప్లేట్ వాడితే వాహనం సీజ్ , క్రిమినల్ కేసు

- హైదరాబాద్ సిటీ పోలీసులు
- నెంబర్ ప్లేట్లు మార్చే వారిపై పోలీసుల ఉక్కుపాదం
- ప్రత్యేక తనిఖీల్లో ఆరుగురిపై కేసు నమోదు
- హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు మాత్రమే వాడాలని సూచన




**హైదరాబాద్ :** వాహన చలానాల నుంచి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్లు మార్చినా, అంకెలు సరిగా కనిపించకుండా ట్యాంపరింగ్ చేసినా ఇక జైలు శిక్ష తప్పదు. నగరంలో నకిలీ నంబర్ ప్లేట్లతో - మిగతా 2 లో



## జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా

- రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్
- ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులను రేవంత్ అవమానించారన్న కిషన్ రెడ్డి
- విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సరికాదని వ్యాఖ్య
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని హితవు

**హైదరాబాద్ :** ఇటీవల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులపై - మిగతా 2 లో

## తెలంగాణలో ఎస్ఐఆర్ మరోసారి గడువు పొడిగింపు




- ఆగస్టు 10 వరకు ఇంటింటి పరిశీలనకు అవకాశం
- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో నెమ్మదిగా సాగుతున్న సర్వే
- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77 శాతం ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్ :** తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇంటింటి పరిశీలన గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగించింది. వాస్తవానికి ఆగస్టు 3తో ముగియాల్సిన ఈ గడువును ఆగస్టు 10 వరకు పొడిగిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77.12 శాతం సర్వే పూర్తయినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. అయితే, హైదరాబాద్ (56.31 శాతం), రంగారెడ్డి (63.43 శాతం), మేడ్చల్-మల్కాజ్‌గిరి (61.37 శాతం) వంటి కీలక జిల్లాల్లో ఈ ప్రక్రియ మందకొడిగా - మిగతా 2 లో

# అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లలో ఈవీ, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- నైపుణ్యాభివృద్ధిశక్తి కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశం
- టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచన



**హైదరాబాద్ :** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ టామ్‌కామ్‌ను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాస్‌పోర్టు నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాల వరకు టామ్‌కామ్ బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవెలియన్‌లో స్కిల్స్, క్యాపిటల్, నాలెడ్జ్ ట్రెయినింగ్ ఇనీషియేటివ్ శాఖ(శక్తి) కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు.దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి గారు వివరించారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.యంగ్ ఇండియా - మిగతా 2 లో

అఖండ భూమి

ఆదివారం 02- 08 - 2026

## అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్

మొదటిపేజీ తరువాయి – సన్నాహకాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో సెలెక్ట్ కమిటీ చైర్మన్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈరోజు కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవ లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు హాజరయ్యారు. సమావేశంలో విద్వేష ప్రసంగాలు, క్రైమ్ బిల్లు ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ పరిధిలో సభ్యులు భావప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకుంటూనే, ఇతరులను వ్యక్తిగతంగా దూషించడం లేదా విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా ఉండేలా బలమైన చట్టం తీసుకురావడమే తమ కమిటీ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. శాసనసభ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఈ క్రైమ్ అండ్ హేట్ స్పీచ్ బిల్లుపై పూర్తి నివేదికను అసెంబ్లీకి సమర్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. వారం రోజుల్లో కమిటీ మరోసారి సమావేశం కానుంది. వివిధ రాజకీయ పార్టీలతో పాటు సమాజంలోని ప్రముఖులు, నిపుణుల సలహాలను పరిగణనలోకి తీసుకుని నివేదికను తుదిరూపు ఇస్తామన్నారు. ఈ చట్టం ఎవరి హక్కులనూ కాలరాయదని, కేవలం సభ గౌరవాన్ని, వ్యక్తుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకేనని భరోసా ఇచ్చారు.

## వాట్సాప్ అంకుల్స్ పై ఇన్‌స్టా పిల్లలు గెలిచారు

మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల నీట్ పరీక్ష వైఫల్యంపై జరిగిన పోరులో 'ఇన్‌స్టా పిల్లలు' విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మారుతున్న రాజకీయ సమీకరణాలు, యువతరం ప్రాధాన్యతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "యువతరం సరికొత్త రీతిలో ఢిల్లీలో కదం తొక్కింది. ఎవరితోనైతే ఘర్షణకు వెళ్లకూడదో, ప్రధాని మోదీ సరిగ్గా వారితోనే తలపడ్డారు. ఇటీవల జరిగిన పరిణామాల్లో 'వాట్సాప్ అంకుల్స్'తో సాగిన పోరులో 'ఇన్‌స్టా పిల్లలు' ఎలా పైచేయి సాధించారో దేశం మొత్తం చూసింది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ సైతం అర్ధరాత్రి సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా లేకపోతే పాలకుల్లో జవాబుదారీతనం ఉండేది కాదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. నేటి యువత వార్తాపత్రికలు చదవడం గానీ, టీవీ ఛానెళ్లు చూడటం గానీ తగ్గించారని, 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వారు వార్తలను సైతం రీల్స్ రూపంలోనే వీక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## సీఐఐ ప్రతినిధుల సమావేశం

మొదటిపేజీ తరువాయి – ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "నాయకులు, పార్టీలు మారవచ్చు కానీ, గత ప్రభుత్వాలు చేపట్టిన మంచి పనులను మేం కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలో బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటి అంతర్జాతీయ ప్రముఖులను హైదరాబాద్‌కు రప్పించి పెట్టుబడులను ఆకర్షించిన తీరును ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలోనే అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వంటి ప్రాజెక్టులు సాకారమయ్యాయని తద్వారా ఫార్మా ఐటీ రంగాలు మరింత విస్తరించాయని తెలిపారు. తమ పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదని, తయారీ రంగంలో చైనా, జపాన్, జర్మనీ వంటి దేశాలతో పోటీ పడుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నగరాల పరంగా టోక్యో, న్యూయార్క్ వంటి అంతర్జాతీయ నగరాలతో పోటీ పడుతున్నామని ఆయన అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. కేంద్రం ప్రకటించిన ఏడు బుల్లెట్ రైలు ప్రాజెక్టుల్లో మూడు (శంషాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరు) తెలంగాణకు రానున్నాయని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా తరలివస్తున్నాయని, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు సుమారు 200 కంపెనీలు ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. డేటా సెంటర్ల స్థాపన కోసం అమెజాన్ సంస్థ రూ.1 లక్ష కోట్లు, అదానీ గ్రూప్ రూ.35,000 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయని వివరించారు. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీకి ప్రపంచ ప్రఖ్యాత 500 కంపెనీలను తీసుకురావడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## శభాష్ లోకేశ్.. భుజం తట్టిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి – ప్రశంసించారు. "శభాష్ లోకేశ్, చాలా బాగా పనిచేస్తున్నావు" అంటూ ఆయన భుజం తట్టి అభినందించారు. ఇదే వేగం, స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని లోకేశ్‌కు సూచించారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఈ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళుతున్న ప్రధాని మోదీకి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధాని ఆప్యాయంగా లోకేశ్‌తో మాట్లాడి, ఆయన పనితీరుపై ప్రశంసలు కురిపించారు. గతంలో ఏపీలో ప్రధాని మోదీ పర్యటనలను విజయవంతం చేయడంలో, అలాగే 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా రికార్డు సాధించడంలో లోకేశ్ చూపిన చొరవను ప్రధాని అప్పట్లోనూ మెచ్చుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి లోకేశ్ పనితీరుపై ప్రధాని బహిరంగంగా ప్రశంసలు కురిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ం

## భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్ వైసీపీ ఆసక్తికర ట్వీట్

మొదటిపేజీ తరువాయి – ప్రారంభమయింది. మరోవైపు, ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంపై వైసీపీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. భోగాపురం ఎయిర్‌పోర్టు సాకారమవ్వడంపై మాజీ సీఎం జగన్ తరఫున ప్రజలకు వైసీపీ ధన్యవాదాలు తెలిపింది. ఈ ప్రాజెక్టుకు పునాది వేసి, కల నుంచి నిజం దిశగా నడిపించిన నాయకుడు ఎవరో రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుసని పేర్కొంది. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి నాయకులు ఎలాంటి పాత్ర లేకుండానే మొత్తం క్రెడిట్ వారి ఖాతాలో వేసుకునేందుకు తాపత్రయపడుతున్నారని తీవ్రంగా ఆరోపించింది. జగన్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం రూ.1,200 కోట్లు ఖర్చు చేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపింది. నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో తమ ప్రభుత్వమే ముందడుగు వేసిందని స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కీలక పర్యావరణ, విమానయాన అనుమతులను జగన్ హయాంలోనే వేగవంతంగా సాధించామని తెలిపింది. ఎయిర్‌పోర్టు అనుసంధానతకు అవసరమైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నాటి జగన్ ప్రభుత్వమే శ్రీకారం చుట్టిందని, అందువల్ల ఈ ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర ఏమీ లేదని విమర్శించింది.

## నీట్ యూజీ 2026: ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం



మొదటిపేజీ తరువాయి – ప్రకటించింది. దీని ప్రకారం, ఆల్ ఇండియా కోటా సీట్ల భర్తీకి ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల విద్యా సంవత్సరం (అకడమిక్ సెషన్) సెప్టెంబర్ 8 నుంచి మొదలవుతుందని స్పష్టం చేసింది. తొలి రౌండ్‌లో ఆల్ ఇండియా కోటా, డీమ్డ్, సెంట్రల్ యూనివర్సిటీల కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17 వరకు జరుగుతుంది. ఈ రౌండ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 22వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 23న వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుంది. ఇక రాష్ట్రాల కోటా మొదటి రౌండ్ కౌన్సెలింగ్ ఆగస్టు 13 నుంచి 22 వరకు నిర్వహిస్తారు. రెండో రౌండ్ కౌన్సిలింగ్ విషయానికి వస్తే, ఆల్ ఇండియా కోటా ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్రాల కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కొనసాగుతుంది. నిర్దేశిత షెడ్యూల్‌ను సకాలంలో పూర్తి చేసేలా శని, ఆదివారాలు మరియు ఇతర సెలవు దినాల్లోనూ పనిచేయాలని అన్ని మెడికల్ కాలేజీలను ఎన్‌టీఏ ఆదేశించింది. తదుపరి రౌండ్లు, స్ట్రే వేకెన్సీలతో కలిపి అక్టోబర్ 10 నాటికి ప్రవేశాల ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత ప్రభుత్వం 47 మంది ఎన్‌టీఏ అధికారులను విధుల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు చేపట్టింది. అనంతరం నిర్వహించిన రీ-టెస్ట్ ఫలితాలను జులై 16న ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది.

# భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు మణిహారం

ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. "రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రెండేళ్లలో ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులతో 189 ప్రాజెక్టులు తీసుకొస్తామని, తద్వారా 5.57 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.2784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి సైతం అనుమతులు వచ్చాయని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించి, టూరిజం, ఫార్మా రంగాలను అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర స్వరూపాన్ని మారుస్తామన్నారు. త్వరలోనే ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వలసలు వచ్చే రోజులు వస్తాయని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

# నాడు ఎమర్జెన్సీకి ఆర్ఎస్ఎస్ మద్దతు

మొదటిపేజీ తరువాయి – సంఘ్ (ఆర్ఎస్ఎస్) మద్దతు తెలిపిందన్న తన వాదనను నిరూపించేందుకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ రాజ్యసభలో కీలక ఆధారాలను సమర్పించారు. 1975లో నాటి ఆర్ఎస్ఎస్ అధినేత బాలసాహెబ్ దేవరస్ రాసిన మూడు లేఖలను ఆయన శుక్రవారం సభాపతికి అందజేశారు. ఎమర్జెన్సీకి ఆర్ఎస్ఎస్ మద్దతునిచ్చిందనడానికి ఆధారాలు చూపాలని బీజేపీ ఎంపీలు గురువారం విసిరిన సవాలుకు సమాధానంగా జైరాం రమేశ్ ఈ చర్య తీసుకున్నారు. ఈ లేఖలను చారిత్రక ఆధారాలుగా జైరాం రమేశ్ పేర్కొన్నారు. వీటిలో రెండు లేఖలను దేవరస్ నాటి ప్రధాని ఇందిరా గాంధీకి రాయగా, మరొకటి ఆచార్య వినోబా భావేకి రాశారు. 1975 ఆగస్టు 22న ఇందిరా గాంధీకి రాసిన లేఖలో, ఆమె చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం "సమయోచితంగా, సమతుల్యంగా ఉంది" అని దేవరస్ ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్‌పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ, దేశాభివృద్ధిలో తమ సంస్థ సేవలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 1975 నవంబర్ 10న రాసిన మరో లేఖలో, ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లుబాటును సుప్రీంకోర్టు సమర్థించినందుకు ఆమెకు అభినందనలు తెలిపారు. జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) ఉద్యమంతో ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సంస్థపై నిషేధాన్ని ఉపసంహరించుకోవాలని మరోసారి కోరారు. ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భాగస్వాములు అయ్యేలా, ప్రధానికి తమపై ఉన్న అపోహలను తొలగించాలని వినోబా భావేను ఆయన కోరారు.

# భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే

మొదటిపేజీ తరువాయి – అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా అభినందించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక కొత్త 'రన్‌వే'గా పనిచేస్తుందని మోదీ ఉద్ఘాటించారు. ఇది ఆంధ్ర యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక 'లాంచ్‌ప్యాడ్' అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో దేశంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒకే కుటుంబం పేర్లు కనిపించేవని, కానీ తమ ప్రభుత్వం మహనీయుల పేర్లను పెడుతోందని స్పష్టం చేశారు. "అయోధ్యలో విమానాశ్రయానికి వాల్మీకి మహర్షి పేరు పెట్టాం. పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరుతో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించాం. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం" అని ప్రధాని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇరాన్‌పై మరోసారి యుద్ధ మేఘాలు



మొదటిపేజీ తరువాయి – అసహనం వ్యక్తం చేసిన ట్రంప్, వారిని పూర్తిగా లొంగదీసుకునేంత వరకు తమ సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. క్యాంప్ డేవిడ్‌లోని ప్రెసిడెన్షియల్ రిట్రీట్‌లో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. "మేము వారిపై చాలా తీవ్రంగా దాడి చేయబోతున్నాం. ఇక ఈ దెబ్బలను మేం తట్టుకోలేము అని ఇరాన్ చెప్పే స్థాయి వరకు ఈ దాడుల తీవ్రత ఉంటుంది" అని ప్రకటించారు. ఇరాన్ నిరంతరం అబద్ధాలు చెబుతూ, నిబంధనలను తప్పుగా చిత్రీకరిస్తోందని, అందుకే వారిపై తనకు నమ్మకం పోయిందని ఆయన వ్యాఖ్యానించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా ఇరాన్‌లోని ప్రముఖ ఇంధన మౌలిక సదుపాయాలు, చమురు శుద్ధి కర్మాగారాలే లక్ష్యంగా విరుచుకుపడటానికి ప్రణాళికలు రచించాయి. ఇప్పటివరకు జరిగిన దాడుల కంటే ఇది అత్యంత దారుణమైన ప్రచారంగా ఉండబోతోందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సోమవారం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మార్కెట్లు తెరుచుకునే సమయానికే ఈ వినాశకర దాడులను ముగించాలని అధికారులు యోచిస్తున్నప్పటికీ, దాడుల తుది గడువుపై ఎలాంటి స్పష్టత లేదు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్ దళాలు దాడులకు పూర్తిగా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. అయితే, అధికారికంగా బాంబింగ్ ప్రారంభించేందుకు ట్రంప్ నుంచి ఆఖరి ఉత్తర్వు వెలువడాల్సి ఉంది. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఉద్రిక్తతల మధ్య, ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేసి గ్లోబల్ ఆయిల్ రవాణాను అడ్డుకోవడం, ప్రతీకారంగా అమెరికా-ఇజ్రాయెల్ బలగాలు విరుచుకుపడటంతో మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. వైట్‌హౌస్ వర్గాల సమాచారం ప్రకారం, ఇరాన్ అణు సామర్థ్యాన్ని అంతమొందించడమే లక్ష్యంగా అమెరికా ఈ నిర్ణయాత్మక పోరుకు సిద్ధమవుతోంది.

## పీవోకేలో పాక్ దమనకాండ నాలుగు రోజుల్లో 50 మందికిపైగా మృతి



మొదటిపేజీ తరువాయి – మంది గాయపడినట్లు స్థానిక సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనపై అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 'జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ' (జేఏఏసీ) సభ్యుడు సర్దార్ ఉమర్ నజీర్ కశ్మీరీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో స్పందిస్తూ, గత నాలుగు రోజుల్లో భద్రతా బలగాల చర్యల్లో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. ముజఫరాబాద్ ప్రాంతంలో అర్ధరాత్రి వరకు నిరసనలు కొనసాగుతున్నాయన్నారు. ప్రజలు తమ మౌలిక హక్కుల పరిరక్షణతో పాటు స్థానిక అధికారులు ఇచ్చిన హామీల అమలును కోరుతున్నారని జేఏఏసీ వెల్లడించింది. అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ (హెచ్ఆర్ఎఫ్) కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. నిరాయుధ, శాంతియుత నిరసనకారులపై పాకిస్థాన్ భద్రతా బలగాలు కాల్పులు జరిపినట్లు పేర్కొంది. స్థానిక పౌరసమాజ సంస్థల సమాచారం ప్రకారం.. ఆధారాలు దాచిపెట్టేందుకు ఆసుపత్రుల నుంచి మృతదేహాలను తొలగించడంతో పాటు ఉద్యమకారులను అదుపులోకి తీసుకున్నట్లు ఆరోపించింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, మీడియాపై ఆంక్షలు విధించడం వల్ల స్వతంత్ర సమాచారం బయటకు రావడం కష్టంగా మారిందని తెలిపింది. మరోవైపు యునైటెడ్ కశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ (యూకేపీఎన్‌పీ) ప్రతినిధి బృందం ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో అధికారులను కలిసి పీవోకేలో జరుగుతున్న పరిణామాలను వివరించింది. శాంతియుత నిరసనకారులపై బలప్రయోగాన్ని వెంటనే నిలిపివేయాలని, మృతదేహాలను కుటుంబాలకు అప్పగించాలని, అదృశ్యమైన వారిపై వివరాలు వెల్లడించాలని పాకిస్థాన్‌ను అంతర్జాతీయ సమాజం ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేసింది.

# జెర్సీ మారినా దేశ ఆత్మ మారదు

మొదటిపేజీ తరువాయి – కాషాయ రంగు జెర్సీని ప్రవేశపెట్టడంపై మొదలైన చర్చ రాజకీయ రంగు పులుముకుంది. మాజీ కెప్టెన్ విరేన్ రస్కిన్హా ఈ నిర్ణయాన్ని ప్రశ్నించారు. తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా దీనిపై స్పందించారు. జెర్సీ మార్పు ఒక్కటే కాదని, చరిత్రను మార్చే ప్రయత్నాలు జరిగినా దేశ యువత తన అభిప్రాయాన్ని ఇప్పటికే స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడిన ఆమె, దేశ ఆత్మను మాత్రం మార్చలేరని అన్నారు. జెర్సీ మార్చినా, విద్యా విధానంలో చరిత్రను తిరగరాయాలని చూసినా ప్రజల ఆలోచనలను మార్చడం సాధ్యం కాదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. జంతర్‌మంతర్‌లో యువత వ్యక్తం చేసిన అభిప్రాయాలే దేశ స్వరమని చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటం అహింస, సత్యం అనే విలువలపై నిర్మితమైందని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి పాత్ర లేదని, ఈ విషయాన్ని దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిందని చెప్పారు. సోదరభావం, ఐక్యత, సత్యం, అహింసలోనే దేశ ఆత్మ ఉందని ప్రియాంక స్పష్టం చేశారు. ద్వేషం రెచ్చగొట్టినా, హింసను ప్రోత్సహించినా భారత మూల విలువలను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. దేశ ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని చెప్పారు. రాజకీయ భావజాలం పేరుతో దేశ స్వభావాన్ని మార్చడం అసాధ్యమని అభిప్రాయపడ్డారు. ప్రపంచకప్ కోసం ప్రకటించిన కొత్త జెర్సీపై భారత హాకీ మాజీ కెప్టెన్ విరేన్ రస్కిన్హా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత హాకీ అంటే అభిమానులకు ముందుగా గుర్తుకొచ్చేది నీలం జెర్సీయేనని చెప్పారు. తాను ఎన్నో ఏళ్లు దాన్నే ధరించి దేశానికి ప్రాతినిధ్యం వహించానని గుర్తుచేశారు. అభిమానుల మనసుల్లో ఆ రంగుకే ప్రత్యేక స్థానం ఉందని, అలాంటప్పుడు కాషాయ రంగును ఎందుకు ఎంచుకున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. రస్కిన్హా వ్యాఖ్యల తర్వాత హాకీ ఇండియా కొత్త జెర్సీ రూపకల్పన వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించింది. కాషాయ రంగు ధైర్యం, త్యాగం, విజయానికి ప్రతీకగా ఎంచుకున్నట్లు తెలిపింది. భారత జాతీయ పతాకం, ఉదయించే సూర్యుడి స్ఫూర్తితో ఈ రంగును తీసుకున్నామని పేర్కొంది. అశోక చక్రాన్ని గుర్తు చేసే నేవీ బ్లూ అంచులు, మండల కళారూపాలు, సుదర్శన చక్రం స్ఫూర్తితో రూపొందించిన డిజైన్ భారత సంస్కృతి, ఐక్యత, పురోగతిని ప్రతిబింబిస్తుందని వెల్లడించింది. 'ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్' భావనకు అనుగుణంగానే ఈ జెర్సీని రూపొందించినట్లు హాకీ ఇండియా స్పష్టం చేసింది.

## ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి – ఇది మరో కీలక పరిణామం. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8 గంటలకు ఇరాన్‌పై దాడులు ప్రారంభించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది. "పశ్చిమాసియాలోని అమెరికా బలగాలపై ఇరాన్ చేసిన దాడి ప్రయత్నానికి ఇది గట్టి సమాధానం" అని సెంట్‌కామ్ పేర్కొంది. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన 24 గంటల్లోపే ఈ దాడులు జరగడం గమనార్హం. అయితే, ఇరాన్ క్షిపణులను తమ వాయు రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను "చాలా గట్టిగా దెబ్బతీస్తామని" హెచ్చరించారు. అమెరికా దాడుల తీవ్రత, లక్ష్యాల వివరాలను సెంట్‌కామ్ వెల్లడించనప్పటికీ, ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియా వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ ప్రావిన్సులైన హార్మోజ్‌గాన్, ఖుజెస్థాన్‌తో పాటు పర్షియన్ గల్ఫ్‌లోని కొన్ని దీవులపై దాడులు జరిగినట్లు పేర్కొంది. క్వెష్మ్ ద్వీపంలోని నివాస ప్రాంతాలపై దాడులు జరగడంతో శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కొంతకాలంగా ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష దాడులకు విరామం లభించగా, తాజా ఘటనతో సైనిక చర్యలు మళ్లీ తెరపైకి వచ్చాయి. దౌత్యపరమైన ప్రయత్నాలు మరోసారి విఫలమైనట్లు ఈ పరిణామం సూచిస్తోంది. అమెరికా సైన్యం దూకుడు చర్యలకు ప్రతిస్పందనగానే తాము దాడి చేశామని ఇరాన్ గతంలో పేర్కొంది. మరోవైపు, సైనిక దాడులతో పాటు ఇరాన్‌పై నావికా దిగ్బంధనాన్ని కూడా కఠినతరం చేస్తున్నట్లు సెంట్‌కామ్ వెల్లడించింది. నౌకలను దారి మళ్లించామని, రెండు నౌకలను నిలిపివేశామని, మరో రెండు నౌకలను తనిఖీ చేశామని సెంట్‌కామ్ తెలిపింది. సైనిక, ఆర్థిక, నావికాపరమైన ఒత్తిడి ద్వారా టెహ్రాన్‌ను కట్టడి చేయాలన్న అమెరికా వ్యూహంలో భాగంగా ఈ చర్యలు కొనసాగుతున్నాయి.

## బిల్లుల చెల్లింపులలో దాదాపు కోటి 70 లక్షల అవినీతి జరిగిందని కలెక్టర్ కి బీజేపీ కౌన్సిలర్ ల పిర్యాదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం అనంతరం జరిగిన బిల్లుల చెల్లింపులో అవకతవకలు జరిగాయని, ఈ విషయంలో అధికారులతో పాటు పాలకవర్గంలోని కొంత మంది చేతి వాటం చూయించారని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కలిసి పిర్యాదు చేయటం జరిగిందనీ బిజెపి కౌన్సిలర్లు లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ. కామారెడ్డి పట్టణంలో నూతన పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కామారెడ్డి మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 5,92,91,364 ఖర్చు కాగా అందులో 75 బిల్లులు 1,13,14566 రూపాయల చెల్లింపు విషయంలో, అంతే కాకుండా ఎస్ డి ఆర్ ఎఫ్ సంబంధించిన 71,28,937 రూపాయలు ఖర్చు కా అందులో 5 బిల్లులకు గాను 59,86,353 రూపాయలు చెల్లింపుల విషయంలో అవకతవకలు జరిగినట్టుగా అనుమానం ఉందని వీటి విషయంలో సరియైన విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై, వాటి వెనక ఉన్న ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని ఫిర్యాదు చేశారు, ఈ విషయంలో సరియైన స్పందన రాకపోతే విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కి పిర్యాదు చేస్తామని అన్నారు.

## విజయనగరం: భోగాపురం విమానాశ్రయానికి ఎయిరిండియా ఫ్లయింగ్ షెడ్యూల్..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 17 నుంచి 24 అక్టోబర్ వరకు ఎయిరిండియా ఫ్లయిట్ షెడ్యూల్ ఖరారు చేశారు. హైదరాబాద్–భోగాపురం మధ్య రోజూ 5 సర్వీసులు నడపనున్న ఎయిరిండియా. బెంగళూరు–భోగాపురం మధ్య రోజూ రెండు సర్వీసులు నడపనున్న ఎయిరిండియా సర్వీసులు. ఆది, శుక్రవారాలు మినహా మిగిలిన 5 రోజులు, బెంగళూరు–భోగాపురం మధ్య మరో సర్వీస్. విజయవాడ–భోగాపురం మధ్య రోజూ 4 సర్వీసులు నడుస్తాయి.

## టిఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా మర్రి బాలయ్యముదిరాజ్

*ఉత్తర్వులు జారీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్..*



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సేన (టిఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా మర్రి బాలయ్య ముదిరాజ్‌ను నియమిస్తున్నట్లు ఎల్లారెడ్డి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పార్టీ పట్ల మర్రి బాలయ్య ముదిరాజ్ చూపుతున్న నిబద్ధత, అంకితభావం, కార్యకర్తలతో సమన్వయం, ప్రజా సమస్యలపై ఆయన చురుకైన వైఖరిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువగా ఉండి పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తలను ఐక్యంగా నడిపిస్తూ పార్టీ విస్తరణకు విశేషంగా కృషి చేసి, సంస్థాగతంగా టిఆర్ఎస్ ను మరింత బలోపేతం చేస్తారనే పూర్తి విశ్వాసం తనకు ఉందని ఎదురుగట్ల సంపత్ గౌడ్ తెలిపారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిరంతరం సేవలందిస్తూ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మదన్ మోహన్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,డిసిసి జనరల్ సెక్రెటరీ, జూలూరు సుధాకర్, నిమ్మ విజయకుమార్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,తాటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,పిడుగు సాయిబాబా, రంగ రమేష్ గౌడ్, సలీం,చింతల రవేందర్ గౌడ్, శ్రీధర్,సేవాదళ్ యూత్ అధ్యక్షులు నర్సల్లా మహేష్,యూత్ నాయకులు,బండారి శ్రీకాంత్, సయ్యద్ ఇమ్రోజ్, ఆబేద్, నిరంజన్, శశి, రాహుల్ ఆకాష్, రమేష్,ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ

*మండల విద్యాశాఖ అధికారి యం. జె. ఇందిరా ప్రసాద్*





**పుల్లలచెరువు ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని ర్ ఉమ్మడివరం గ్రామంలో ఉన్నటువంటి పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను శనివారం నాడు మండల విద్యాశాఖ అధికారి యం. జె ఇందిరా ప్రసాద్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రిజిస్టర్లు పరిశీలించి విద్యార్థులు స్టాఫ్ ఎంతమంది అంతమంది విద్యార్థులు పాఠశాల హాజరయ్యారు. అని ప్రధానోపాధ్యాయులు రూపుల్ నాయక్ ని ప్రశ్నించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థం అయ్యేలా పటాలు చెబుతున్నారు లేదో అని విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు . అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తనిఖీ చేసి స్వయంగా విద్యార్థులతో భోజనం చేసి పరిశీలించారు. భోజనం చేసిన విద్యాశాఖ అధికారి ఎం జె ఇందిరా ప్రసాద్సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యం. జె. ఇందిరా ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపుల్ నాయక్, పాఠశాల సిబ్బంది సునీత రూతమ్మ నాగరాణి , సి ఆర్ ఎం టి ప్రభాకర్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు : జవ్వాజి మదన్





**చిలకలూరిపేట ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండలంలోని మురికిపూడి, రామచంద్రపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ ,స్పెషల్ ఆఫీసర్ సూర్య తేజ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి అర్హుడికి పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు అదే విధంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన "రెండేళ్ల పాలన -- నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమాన్ని నిర్వహించి, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురికిపూడి గ్రామంలో చెన్నుపాటి నాగరాజు , యంపరల క్రిష్ణయ్యః , రామచంద్రపురం గ్రామంలో కమ్మ సాంబయ్యా , గుత్తికొండ శేషయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పిలుపు..*



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై , బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), అఖిల భారత కిసాన్ సభ (ఏఐ కె ఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ల పిలుపు మేరకు 2026 ఆగస్టు 10న నిర్వహించనున్న దేశ వ్యాప్త "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన మూడు సంఘాల జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిఫై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని,రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, 'హైర్ ఒ ఫైర్' విధానాలు తీసుకురావడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మోతి రామ్ నాయక్ వెంకట్ గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు అధ్యక్షులు వెంకటి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోహన్ దశరథ్ కార్మిక సంఘం నాయకులు అరుణ్, రాజనర్సు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో పలు ప్రజా సంక్షేమ అంశాలపై సమీక్ష



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ సమావేశానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, కామారెడ్డి జిల్లా దివ్యాంగుల సంఘం ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, మైనారిటీ, బీసీ, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలకు ఆవిరితో ఉడికించిన బియ్యం (స్టీమ్ రైస్) సరఫరా, విద్యాసంస్థలకు గ్యాస్ సిలిండర్ల సరఫరా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు కొత్త చౌక ధరల దుకాణాల ఏర్పాటు, ఈ-కేవైసీ నమోదులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ, దీపం పథకం ప్రయోజనాల బదిలీ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి, వారికి అవసరమైన సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ-కేవైసీ నమోదులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నిత్యావసర సరుకులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టళ్లు, ప్రభుత్వ విద్యాసంస్థలకు నాణ్యమైన ఆవిరితో ఉడికించిన బియ్యం, గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు చౌక ధరల దుకాణాల కేటాయింపు ప్రక్రియను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిగణించి, సంబంధిత శాఖలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమానికి. సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి, ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ, డి ఎం. శ్రీకాంత్, రవీందర్ ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లకు కేంద్ర ప్రభుత్వ నూతన ఎరువుల విక్రయ విధానంపై అవగాహన శిక్షణ

*ఏడిఏ అపర్ణ..*




**కామారెడ్డి బ్యూరో; ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఎరువుల విక్రయ( ఫ్రేమ్‌వర్క్ ఫర్టిలైజర్ సెల్) అమలుపై అవగాహన కల్పించేందుకు శనివారం కామారెడ్డి ఎ డి ఎ అపర్ణ ఆధ్వర్యంలో దోమకొండ రైతు వేదిక లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన యాప్ లోని ముఖ్యాంశాలు, ఎరువుల విక్రయంలో పాటించాల్సిన నిబంధనలు, రైతులకు పారదర్శకంగా , సమర్థవంతంగా ఎరువులు అందించే విధానం, యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకునే విధానం తదితర అంశాలపై అధికారులు డీలర్లకు అవగాహన కల్పించారు. రైతు గుర్తింపు నంబర్ పొందిన ప్రతి రైతు యొక్క వివరాలు యాప్ లో పొందుపరచడం జరిగిందని అన్నారు. రైతు తమ ఆధార్ నంబర్ , ఓటీపీ ఆధారంగా యాప్ లో లాగిన్ అవ్వగానే రైతు యొక్క సర్వే నంబర్, భూమి విస్తీర్ణం పూర్తి వివరాలు యాప్ లో కనిపిస్తుందని అన్నారు. రైతు తాము సాగు చేసే పంట వివరాలు నమోదు చేసుకొని ఈ యాప్ ద్వారా యూరియా, డి ఎ పి, పొటాష్ , కాంప్లెక్స్ ఎరువులు తమకు అందుబాటులో ఉన్న సొసైటీ లేదా డీలర్ వద్ద కొనుగోలు చేసుకోవచ్చు అన్నారు. రైతు గుర్తింపు నంబర్ పొందని వారు ఆధార్ నంబర్ , ఫోన్ నెంబర్ ఆధారంగా ఎరువులను కొనుగోలు చేసుకోవచ్చు అన్నారు. ఎరువుల విక్రయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి డీలర్ తప్పనిసరిగా పాటించాలని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకతను పాటించాలని అధికారులు సూచించారు. కొత్త విధానం అమలుతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా జరిగి, రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు ఆగస్టు 6 వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ కొత్త విధానంపై రైతులకు ఎఈఓ లు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కామారెడ్డి డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు , డీలర్లు పాల్గొన్నారు.

## తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

*నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు పరిహారంగా ఇవ్వాలి.*

*బ్యాంకుల్లో ఉన్న రైతుల అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలి..*

*తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి*

*సిపిఐ, ఏపీ రైతు సంఘం డిమాండ్..*





**దేవనకొండ ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి బ్యాంకుల్లో ఉన్న రైతుల అన్ని రకాల అప్పులు రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన కరువు పరిశీలన జీపు జాత దేవనకొండకు వచ్చిన సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకాశం వైపు ఆశగా చూస్తూ విత్తనాలు చల్లిన రైతన్నకు ఈ ఏడాది ప్రకృతి తీవ్ర నిరాశనే మిగిల్చిందన్నారు. కర్నూలు జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులు ఇప్పుడు పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. కుటుంబ పోషణ ఎలా చేయాలన్న ఆందోళనలో అనేక మంది రైతులు రోజులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతు కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు చెల్లించిన పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే భరించి, ఇప్పటికే రైతులు చెల్లించిన ప్రీమియం మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో తిరిగి జమ చేయాలని కోరారు. అలాగే కరువు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి రైతు కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ. 20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు, పంట నష్టానికి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 3న అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.రాజకీయాలకు అతీతంగా రైతు సోదరులంతా ఈ ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యుడు కారన్న, రైతు సంఘం జిల్లా నాయకులు తిమ్మప్ప సిపిఐ రైతు సంఘం నాయకులు బజారి వీరాంజి భాస్కర్ లక్ష్మన్న శ్రీనివాసులు రామాంజి రాహుల్, భూసల రామాంజి మధు నాగేంద్ర రామస్వామి మల్లి, టక్కు.రామంజి పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమం సూపర్ సిక్స్‌తో ప్రతి కుటుంబానికి భరోసా

*పుల్లల చెరువు మండల అధ్యక్షుడు పొట్ల గోవిందు*



**పుల్లల చెరువు ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేస్తూ, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుల్లల చెరువు మండల టిడిపి అధ్యక్షుడు పొట్ల గోవిందుతెలిపారు.. శనివారం పుల్లలచెరువు మండలం, సతకోడు గ్రామం ఎస్సీపాలెంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో అధికారులు, పుల్లలచెరువు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకులబ్ధిదారులను కలిసి పెన్షన్ సక్రమంగా అందుతోందా అని కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొన్నారు. నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పుల్లల చెరువు మండల అధ్యక్షుడు పొట్ల గోవిందు పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న వారు , అనంతరం ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్' పథకాల అమలుపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పొట్ల గోవిందు మాట్లాడూతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో, ఐటీ ఒ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ -- అభివృద్ధిని ప్రతి గ్రామానికి తీసుకెళు_న్నామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకమే బలంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోట్ల గోవిందు , ఎంపీడీవో మరియధాసు , ఎంపీపీ కందుల వెంకటయ్య ,మండల సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య , రెంటపల్లి సుబ్బారెడ్డి , పయ్యావుల ప్రసాద్ , గజ్వేల్ భాస్కర్ , , శనగ వెంకటేశ్వరరెడ్డి ,మెకానిక్ వెంకటేష్ , గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నార

## వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలే వేయాలి: ఏవో ఉషారాణి ?



**దేవనకొండ ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఈ ఖరీఫ్‌లో వర్షపాతం తగ్గడం, ఎల్ నినో ప్రభావంతో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉండటంతో రైతులు వరి పంటను వేయవద్దని మండల వ్యవసాయ అధికారిణి బి. ఉషారాణి విజ్ఞప్తి చేశారు. శనివారం కరివేముల గ్రామంలో రైతులతో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఎక్కువ నీరు అవసరమయ్యే వరి, మిరప, ఉల్లి పంటలకు బదులుగా తక్కువ నీటితో పండే కొర్రలు, పెసలు, మినుములు, సజ్జలు వంటి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి (ఏ ఈ ఓ) మల్లికార్జున, గ్రామ వ్యవసాయ సహాయకురాలు (వి ఏ ఏ) ఛాయాదేవి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

అఖండ భూమి



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా




**చిలకలూరిపేట ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 34వ వార్డులో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,క్లస్టర్ ఇంచార్జీ మద్దిబోయిన శివ, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజారుద్దీన్,స్థానిక నాయకులు, మోతీ బాయి,అంజి నాయక్ , సాంబశివ నాయక్,అఖిల,అంజి, జంగా సురేష్. గోవింద్ నాయక్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నాతవరంలో తల్లిపాలు వారోత్సవాలు

ర్యాలీ నిర్వహణ....



**నాతవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు లో భాగంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు జరపాలని నిర్ణయించినందున శనివారం నాతవరం మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింత తల్లులు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు పౌష్టికంగా ఆరోగ్యంగా ఉంటారని పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అలవాటు చేయాలని లేనియెడల తల్లి పిల్ల అనారోగ్యానికి గురి అవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ శెట్టి రాజేశ్వరి. వసంత అంగనవాడి హెల్పర్స్ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు సగరపు జగన్నాథం గ్రామ సచివాలయం ఏఎన్ఎం ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## అతివేగం ప్రమాదకరం....

తలకు బలమైన గాయం తగలడంతో నబి సాహెబ్ మృతి




**పుల్లల చెరువు ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని పందివానిపల్లి సమీపంలో జూలై 24 వ తేదీన శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. యర్రగొండపాలెం నుంచి ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, మొగుళ్లపల్లి నుంచి ముగ్గురు యువకులు మరో బైక్‌పై యర్రగొండపాలెం వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పందివానిపల్లి సమీపంలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి.

**తలకు తీవ్ర గాయంతో గుంటూరు కి తరలింపు**

ఈ ప్రమాదంలో వీరభద్రాపురానికి చెందిన దూదేకుల నబీ సాహెబ్ మొగుళ్లపల్లికి చెందిన మాగులూరి సాగర్, పి. శంకర్ తీవ్రంగా గాయపడ్డారు. నబీ సాహెబ్ తలకు బలమైన గాయం కావడంతో యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు కి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు కూడా చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వీరభద్రపురం కి చెందిన దూదేకుల నబీ సాహెబ్ తలకు బలమైన గాయం కావడంతో గుంటూరులోని కెర్విల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 1 వ తేదీన శనివారం నాడు తెల్లవారుజామున 6:00కి వీరభద్రపురం కి చెందిన దూదేకుల నబీ సాహెబ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.. అతివేగం కారణంగా తలకు వెలిమెంట్ లోని కారణంగా దూదేకుల నబి సాహెబ్ కుటుంబంలో విషాద గాధనం చోటు చేసుకుంది..

## ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించాలి

ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ కాశయ్య .........................



**పుల్లలచెరువు, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ కాశయ్య అన్నారు. శనివారం పుల్లలచెరువులో లీడ్ ఫార్మర్లకు ఆయన ప్రకృతి వ్యవసాయంలో మెలకువలు, రైతులకు సూచించాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని రైతులతో మమేకమై ప్రకృతి వ్యవసాయాన్ని చేసేలా అవగాహన కల్పించాలన్నారు.బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం, విత్తన గుళికలను తయారు చేసుకునే పద్ధతిపై శిక్షణ కల్పించారు. సీఆర్పీలు, లీడ్ ఫార్మర్లు,రైతులు పాల్గొన్నారు.

## గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి మర్యాదపూర్వకంగా కలిసిన పెన్షనర్స్ జెఏసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బృదశీ



**మర్కాపురం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ యంయల్ఏ గల్లా మాధవి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జెఏసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బృదశీ మర్యాద పూర్వకశీగా కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే విద్యా పరమైన విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తనకంటి శివ శంకర్, దేవలూటి శంకర్ , తోరటి శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల ఆధ్యాపకుడు కృష్ణమూర్తి, లైబ్రరియన్ కొలూరి శ్రీనివాసులు, మీడియా సలహా దారులు చిరంజీవి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు, అనంతరం ఉపాధ్యాయ డైరీ ని అందజేశారు

## ఎరిక్షన్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త సురవరం వీర రాఘవ రెడ్డి, సురవరం ఇంద్రసేనారెడ్డి









**మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పెద్ద దోర్నాల మండలం వి ఎం గ్రాండ్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి దోర్నాల మండలం పెద్ద బొమ్మలపురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సీనియర్ నాయకులు సురవరం వీర రాఘవ రెడ్డి మరియు వారి తనయుడు సురవరం ఇంద్రసేనారెడ్డి (లండన్) యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండవా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.లి ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సురవరం వీర రాఘవ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాబు, భట్టు సుధాకర్ రెడ్డి, శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# గట్టిగా గళం విప్పాం. మండలాన్ని అభివృద్ధి చేసాం!

ఎంపీపీ బడుగు రమేష్ బాబు




**కొయ్యూరు అల్లూరి జిల్లా ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** తమ ఐదేళ్ల పదవి కాలంలో కొయ్యూరు మండలాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించామని ఎంపీపీ బడుగు రమేష్ బాబు పేర్కొన్నారు. శనివారం మండల కార్యాలయం సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో తమ గళాన్ని గట్టిగా వినిపించి ప్రజా సమస్యలతో పాటు గ్రామాలు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అధికారులు తమకు వెన్నుదన్నుగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించడంతోనే సాధ్యమైందని కొనియాడారు. ప్రస్తుతం వర్షాకాలం సీసన్ కావడంతో గ్రామాల్లో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు ప్రత్యేకంగా తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, ఎస్ఎం ఐ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లను సమర్ధవంతంగా నిర్వహించిన జెఇ రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గత ఐదు సంవత్సరాలుగా మండల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బాల మురళీకృష్ణ అందర్నీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం ఆయనకే సాధ్యమైందని కొనియాడారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన ఎంపీపీ బడుగు రమేష్ కావడంతో ప్రజా సమస్య లు ఏ విధంగా పరిష్కరించాలో తగు సూచనలు చేస్తూ తమ అందరికీ మార్గదర్శిగా నిలిచారని గుర్తు చేస్తారు. తమ పరిధిలో పరిష్కారం కానీ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే వారిని గుర్తు చేశారు. పంచాయతీ కార్యదర్శి నాయుడు మాట్లాడుతూ అనేక చోట్ల విధులు నిర్వహించినప్పటికీ ఈ ప్రాంతంలో రాజకీయ నాయకులు చూపిన మక్కువ మరువలేనని గుర్తు చేశారు. పి మాకవరం, రామణాపల్లి ఎంపీటీసీలు చెడ్డ రాజేశ్వరి, ఇరవాడ సత్యవేణి మాట్లాడుతూ తమ హాయములో ఎంపీపీ బడుగు రమేష్ బాబు సహకారంతో తమ సిగ్మెట్ లో 8 బోర్లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలకు మంచి చేశామని తమకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు, ఏవో బాలమురళీకృష్ణ, ఎస్ఎంఐ జేఈ. రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ. సాయి కృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ జేఈ. ఎన్ శ్రీవిద్య, మండల విద్యాశాఖ అధికారి పాటి సింహాచలం, రాజేంద్రపాలెం వైద్యాధికారి జగదీష్ నాయక్, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, మా ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని RTO కి వినతిపత్రం అందించిన ఏబీవీపీ నాయకులు



**నంద్యాల జిల్లా, డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి విద్యార్థుల భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలు అమలు చేయాలని కోరుతూ ఈరోజు డోన్ రవాణా అధికారి (ఆూ) గారికి ాాదీవూ డోన్ విభాగ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ మెట్టుపల్లి రవి శేఖర్ మాట్లాడుతూ బస్సుల ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవర్ల అర్హతలు, చెల్లుబాటు అయ్యే ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్, అలాగే పాఠశాల బస్సులకు వర్తించే భద్రతా నిబంధనల అమలుపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు విద్యార్థుల భద్రతలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి అనికోరారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అభినయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి తరలి వెళ్లిన నాతవరం టిడిపి నాయకులు



**నాతవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాంధ్ర లో దశాబ్దాల కల కూటమి ప్రభుత్వం నెరవేర్చి ఆగస్టు 1వ తేదీన భోగాపురం జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు అయినందున మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నాతవరం మండల కేంద్రం నుండి నాతవరం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఉత్తరాంధ్రలో ఎయిర్పోర్ట్ నిర్మించి ప్రారంభోత్సవం మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే మన ముఖ్యమంత్రి ప్రారంభించడం ఎంతో ఆనందదాయకం ఉందని మన ప్రాంతం సస్యశ్యామలంగా ఉండి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు పిన్ని రెడ్డి జోగారావు అంకంరెడ్డి శివ శెట్టి స్వామి నాయుడు గొర్లి లావ దిమిలి సాయి శ్రీశైల పు సాయి ఐ టి డి పి మండల కన్వీనర్ శెట్టి గోపి టిడిపి నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు

## సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం

సిడిపిఓ హేమలత భాస్కర్



**ఎర్రగొండపాలెం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 1 నుండి7వ తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల ను అన్ని అంగన్వాడి సెంటర్ లో నిర్వహించాలని సిడిపిఓ హేమలత భాస్కర్ అన్నారు. శనివారం ఎర్రగొండపాలెం పట్టణంలోని పడమటి బజార్ లో ఉన్న అంగన్వాడి సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ హేమలత భాస్కర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు శ్రేయస్సు కరమని అన్నారు. పిల్లలకు 6 నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని అన్నారు.2 సంవత్సరాల లోపు పిల్లలకు అదనపు చె క్కెర, చెక్కెర నీళ్లు, తేనే ఇలాంటి వి ఇవ్వరాదని వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పి.విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు షేక్ షంషాద్, తిరుపాలమ్మ, సిహెచ్ఓ బేబీ ఏఎన్ఎం పద్మ వతి, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో టిడిపి నాయకులు దర్శనం యోహాను



**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పెద్ద దోర్నాల మండలం రామచంద్ర కోట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ గ్రామంలో పెన్షన్ దారులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు దర్శనం యోహాను పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది దర్శనం యోహాను మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షన్ దశలవారీగా పెంచుతూ పోయింది మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని తెలియజేశారు గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, దర్శనం యోహాను గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, తల్లికివందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపంలి గురించి ప్రజలకు వివరించారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకుని గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దర్శనం తెలియజేయడం జరిగింది

## ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఇంటర్వ్యూలో పాల్గొన్న

నాతవరం టిడిపి నాయకులు



**నాతవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాంధ్రలో ఆగస్టు 1న పౌర విమానాలయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న సందర్భంలో నాతవరం మండలం నుండి టిడిపి నాయకులు వెళ్లడం జరిగింది అందులో భాగంగా బాగాపురం ఎయిర్పోర్ట్ ప్రాంగణంలో ఇంటర్వ్యూలో పాల్గొని ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి ఎనలేనిదని రెండేళ్లలో అనకాపల్లి జిల్లాకి లక్షల కోట్ల రూపాయలు నిధులు తో పారిశ్రామికంగా ఎదగడానికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రాంతం ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కృషి ఎంతో ఉందని తద్వారా అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని వారికి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శెట్టి స్వామి నాయుడు ఐ. టిడిపి నాతవరం మండల కన్వీనర్ శెట్టి గోపి టిడిపి సీనియర్ నాయకులు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు అంకం రెడ్డి శివ పిన్ని రెడ్డి జోగారావు పిన్ని రెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు

## గద్దనబోయిన కొండాలునాయుడుపార్థివ దేహానికి నివాళులర్పించిన పుల్లలచెరువు టిడిపి నాయకులు



**పుల్లల చెరువు ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం, సతకోడు గ్రామానికి చెందిన గద్దనబోయిన కొండాలు నాయుడు ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో అకాల మరణం చెందడం అత్యంత విషాదకరం. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన పుల్లలచెరువు టిడిపి మండల పార్టీ కన్వీనర్ పోట్ల గోవిందు , మండల సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య , మండల సీనియర్ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వర రెడ్డి , సతకోడు గ్రామ టీడీపీ ఓ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు మీ కుటుంబానికి అండగా నిలుస్తుందని పుల్లల చెరువు మండల నాయకులు గద్దనబోయిన కొండాలు నాయుడు కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అలాగే దివంగత గద్దనబోయిన కొండాలు నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము..

## ఇంటింటికీ సంక్షేమం సూపర్ సిక్స్‌తో ప్రతి కుటుంబానికి భరోసా

వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ



**దేవనకొండ ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేస్తూ, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వాల్మీకి/బోయ సంక్షేమ ఓ అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కప్పట్రాల్లా బొజ్జమ్మ తెలిపారు. శనివారం కప్పట్రాల్లా గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె, అనంతరం ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్' పథకాల అమలుపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడూతూ... ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వంలో, ఐటీ ఓ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ -- అభివృద్ధిని ప్రతి గ్రామానికి తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకమే బలంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు

## చెరుకుపల్లి వెలుగు కార్యాలయంలో తల్లిపాల వార్షికోత్సవాలు

తాసిల్దార్ తోట సురేష్.

సిడిపిఓ ఎం అనసూయ.




**చెరుకుపల్లి ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** సిహెచ్ రాంబాబు. అఖండ భూమి న్యూస్ )కార్యక్రమానికి సీడీపీఓ ఎమ్. అనసూయ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, తల్లి పాలు ప్రకృతి ప్రసాదమైన అమూల్య వరం అని, పుట్టిన గంటలోపు తొలిసారి పాల పోషించడం అత్యవసరం అని హైలైట్ చేయను. బిడ్డకు కనీసం ఆరు నెలలపాటు మాతృపాలు కొనసాగించాల్సిన అవసరాన్ని, తల్లి సరైన, పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డకు మంచి పాలు లభిస్తాయని ఆమె తెలియజేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సక్రమంగా వినియోగించాలనూ సూచించారు. కావూరు పీహెచ్ నుండి హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు మరియు రాజకుమారి పాల్గొని, మాతృపాలు ఇవ్వడం వల్ల తల్లిలో రక్షణశక్తి పెరుగుతూ రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదాలు తగ్గుతాయని, ఇది బిడ్డ ఆరోగ్యానికి మరియు తల్లి–బిడ్డ మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. ఏపీఎం త్యాగరాజు రైతులను, కుటుంబాలను ప్రోత్సహిస్తూ, ప్రతి ఇంటిలోనే పెరటి తోటలు పెంచుకొని తాజా కూరగాయలు, ఆకుకూరలు పదార్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇది తల్లులకు మరియు పిల్లలకు పుష్టికర ఆహారం అందించడంలో కీలకమని చెప్పారు. ఎంపీడీఓ ఆయన(ఆమె) తెలిపారు: ఆర్థికంగా సమర్థవంతమైన వనరులు నెలకొంటే కుటుంబాలు ఆరోగ్యవంతమైన బిడ్డలను జన్మించే అవకాశాలు పెరుగుతాయని. ముఖ్య అతిధిగా విచ్చేసిన తాసిల్దార్ మాట్లాడి, తల్లి మంచి ఆహారం తీసుకుంటే కూడిన పోషకతత్వమే బిడ్డకు అందుతుందని, ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ ద్వారా ఇచ్చే అదనపు పౌష్టికాహారాన్ని అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ ధనలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, ఎం ఎల్ హెచ్ పి మరియు ఇతర ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. తల్లి పాలను పుట్టిన వెంటనే మొదలు పెట్టి కనీసం 6 నెలలపాటు పూర్తిగా బ్రెస్ట్‌ఫీడింగ్ కొనసాగించాలి. తల్లి పౌష్టికాహారం బిడ్డకు మంచి పాలు అందించడానికి కీలకమే. అంగన్వాడీ కేంద్రాలపైన ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహార సహాయాన్ని వినియోగించుకోవాలి. ప్రతి ఇంటిలో తాము పెంచే పెరటి తోటల ద్వారా తాజా కూర్గాయలను పండించుకోవాలని సూచించారు.

## ఇంటింటికీ తెలుగుదేశం ప్రజలతో మమేకమైన దర్శనం యోహాను




**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పెద్దదోర్నాల మండలంలోని రామచంద్ర కోట ఎస్సీ పాలెం లో నిర్వహించిన లిఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు దర్శనం యోహాను మరియు గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, పార్టీ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరించి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన గ్రామ సమావేశంలో గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు, తల్లికివందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లిదోర్నాల మండల టీడీపీ నాయకులు ఈదర మల్లయ్య పార్టీ కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఒక తల్లి.. ఐదు విజయాలు!

ప్రభుత్వ బడిపై నమ్మకానికి ఘన సత్కారం





**యర్రగొండపాలెం అఖండ భూమి:** ఐదుగురు పిల్లలకు కిరీటాలు.. గోల్డ్ మెడల్స్‌తో తల్లి విజయకుమారికి అరుదైన గౌరవం ఆంజనేయులు మొగుళ్లపల్లి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం ద్వారా ఆర్థిక సహాయం లభించడంతో మొగుళ్లపల్లి ఎస్సీ పాఠశాలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ప్రభుత్వ పాఠశాలపై నమ్మకంతో తన ఐదుగురు పిల్లలను ప్రభుత్వ బడిలో చదివిస్తున్న తల్లి విజయకుమారిని మండల విద్యాశాఖాధికారి పి. ఆంజనేయులు ఘనంగా సత్కరించారు. "ఒక తల్లి.. ఐదు విజయాలు" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయకుమారికి 'బెస్ట్ పేరెంట్ అవార్డు' అందజేశారు. ఐదుగురు విద్యార్థులకు కిరీటాలు ధరింపజేసి, గోల్డ్ మెడల్స్‌తో సత్కరించారు. అనంతరం తల్లిదండ్రులు విజయకుమారి, యాకోబు, ఆంజనేయులు, హెచ్ యమ్ , ఉపాధ్యాయులు విద్యార్థులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. "పిల్లల భవిష్యత్తును మార్చేది విద్యే" ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. విజయకుమారి, యాకోబు దంపతులు తమ ఐదుగురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న తల్లిదండ్రులను అభినందిస్తూ ఈ సత్కారం నిర్వహించినట్లు తెలిపారు. "తల్లిదండ్రులు కూలీలుగా ఉన్నా.. తమ పిల్లలు కూడా అదే వృత్తిలో కొనసాగకుండా ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకునేలా చూడాలి. పిల్లల జీవితాలను మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది" అని యం ఇ ఓ పేర్కొన్నారు. ఐదుగురు పిల్లలు.. ఐదు బంగారు భవిష్యత్తులు "ఒక తల్లి ఐదుగురు పిల్లల రూపంలో ఐదు విజయాలను సాధించింది. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో పిల్లలను చదివిస్తున్న విజయకుమారి, యాకోబు దంపతులు ఇతర తల్లిదండ్రులకు ఆదర్శం" అని యంఈఓ అన్నారు. తమ పిల్లలను కష్టపడి చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లి మంచి భవిష్యత్తును అందిస్తామని తల్లిదండ్రులు విజయకుమారి, యాకోబు ఆంజనేయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర నాయక్, ఉపాధ్యాయులు దీప్లా నాయక్, వాగ్యా నాయక్, మూర్తి, కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీలు మారినా... పరిస్థితి మాత్రం మారలేదు!

--డ్రైనేజీ మురుగులో ఈదుతున్న దివిలి 11వ వార్డు ప్రజలు



**పెద్దాపురం,(అఖండభూమి న్యూస్ ఆగస్టు 1):** ప్రభుత్వాలు మారుతున్నా దివిలి గ్రామం 11వ వార్డు ప్రజల పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించడం లేదు.గత కొన్నేళ్లుగా డ్రైనేజీ సమస్యతో నరకయాతన అనుభవిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డా.. మురుగు కాలువా అన్నది అర్థం కాని పరిస్థితి నెలకొంది.వర్షం పడితే డ్రైనేజీలోని మురుగు,వ్యర్థాలు ఇళ్ల ముందు రోడ్లపైకి పొంగి వస్తున్నాయి.పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా మురుగునీటిలోనే నడవాల్సిన దుస్థితి నెలకొంది.వృద్ధులు కాలు జారి పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ వార్డులో డ్రైనేజీ పనులు చేపట్టినా నాణ్యత లోపించడంతో సమస్య మరింత తీవ్రమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.సరైన కొలతలు లేకపోవడం,పనుల్లో నాణ్యత పాటించకపోవడం వల్లే ప్రస్తుతం వందలాది మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.మురుగునీరు నిలిచిపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉందని,దోమకాటు జ్వరాలు, చర్మవ్యాధులు,ఇతర అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయని వాపోతున్నారు.గత ఏడాది కాలంగా గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని 11వ వార్డు గృహిణి సాలిపల్లి నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. "మా బతుకులు ఇలా అయిపోయాయి.. ఏదైనా చేయండి" అంటూ అధికారులను ఎన్నిసార్లు వేడుకున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు.తాము పన్నులు చెల్లిస్తూ, ఓట్లు వేస్తున్నామని.. తమ సమస్యలను ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు.తమ బాధలు తీరాలంటే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలని 11వ వార్డు ప్రజలు కోరుతున్నారు. ఒక్కసారి తమ వీధికి వచ్చి పరిస్థితిని పరిశీలిస్తే డ్రైనేజీ, రోడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను,రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**కాకినాడ జిల్లా గండేపల్లి ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పో తుల మోహనరావు ఈ సందర్భంగా ఆయన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు.బి ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇంటి వద్దకే చేరేలా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.బి జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, గ్రామీణ రహదారులు, తాగునీటి పథకాలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని మోహనరావు పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అక్కిన నాగేశ్వరరావు, అక్కిన సుదర్శన్ రావు, బోళ్ల సతీష్,ఎన్ కొండ ఎన్ బాబ్జి ఏ రాజా ఏ దీపు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నేత వెలిశెట్టి శ్రీనివాసరావు, వెలిశెట్టి బుజ్జి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జులై ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెలిశెట్టి శ్రీనివాసరావు తండ్రి వెలిశెట్టి అప్పారావు(87) ఇటీవలే గుండెపోటుతో మరణించారు. శనివారం టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కృష్ణాపురం చేరుకుని అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుమారులు శ్రీనివాసరావు, మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెలిశెట్టి బుజ్జి, మండల పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు వెలిశెట్టి రాంబాబు తదితరులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## దైవజనుడు పవిత్ర హృదయము నశించిపోతున్న ఆత్మల పట్ల భారము కలిగి జీవించాలి - రెవరెండ్ దుండి డేవిడ్ రాజ్

దైవ సేవకుడి రూట్ మ్యాప్ సేవే - సి సి ఓ సి డైరెక్టర్ బ్రదర్ సింగా రాజేష్

**దోర్నాల ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ క్రైస్ట్ చర్చ్-దోర్నాల గ్రామంలో ఏఐ సి సి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి దైవజనులు పాస్టర్ బి. యన్ అగస్టిన్ ఆధ్వర్యంలో దేవునికి మహిమకరంగా జరిగింది. ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చ్ రెవరెండ్ దుండి డేవిడ్ రాజు వాక్య పరిచర్య చేస్తూ దైవజనుడు పవిత్ర హృదయము కలిగి నశించిపోతున్న ఆత్మల పట్ల భారముతో ప్రార్థన చేస్తూ ప్రేమ కలిగి సమాధాన సువార్తను ప్రకటించాలని తెలియజేయడం జరిగింది.సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ బ్రదర్ సింగా రాజేష్ మాట్లాడుతూ సువార్తికుని రూట్ మ్యాప్ సేవ మాత్రమే అయ్యిుశీడాలని , దేవుడు పిలుచుకున్న పిలుపు ప్రకారం సువార్తికుడు ఇతరులకు బోధిస్తూ సన్మార్గంలో ప్రజలను నడిపించాలని , సువార్తికుడు సమయమనక అసమయమనక సువార్త పరిచర్య చేయాలని మరియు మొదటి స్థానము దేవుని పనికి వెచ్చిస్తూ మరణము వరకు నమ్మకముగా జీవిస్తూ దేవుని ద్వారా భళా నమ్మకమైన మంచి దాసుడా అని సాక్ష్యము పొందాలని తెలియచేయడం జరిగింది. క్రైస్ట్ చర్చి సంఘ కాపరి పాస్టర్ బి.యన్




అగస్టిన్ జన్మదిన సందర్భంగా దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్ మరియు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్, లిటిల్ మాస్టర్ బుట్టి నాజీరైట్ యారో దైవజనులు పాస్టర్ అగస్టిన్ చే కేక్ కటింగ్ చేయించడం జరిగింది.పాస్టర్ బి. యన్ అగస్టిన్ జన్మదినమును పురస్కరించుకొని దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ ఎర్రగొండపాలెం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ సువార్తికులు బ్రదర్ చాట్ల గంగయ్య గ్రీటింగ్స్ తెలియజేసి నూతముగ అసోసియేషన్ లో జాయిన్ అయినవారికి గుర్తింపు కార్డ్స్ బహుకరించడం జరిగింది. దోర్నాల మండల ఏఐసీసీ అధ్యక్షులు రెవరెండ్ యలకపాటి ప్రేమన్న గారు గ్రీటింగ్స్ తెలియజేసి సేవకుని కుటుంబము కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది.దోర్నాల మండల పాస్టర్స్ ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ విచ్చేసిన సేవకులందరూ భారతదేశంలోని ప్రజలందరి క్షేమము మరియు ప్రభుత్వములను నడిపిస్తున్న నాయకుల క్షేమము కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది. సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ బ్రదర్ సింగా రాజేష్ కమిటీ నాయకులు పాస్టర్ అగస్టిన్ ని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మిషనరీ బుట్టి పాల్ స్పర్జన్, జనరల్ సెక్రెటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ ,జాయింట్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ బరిగేల జాన్ ప్రసాద్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సువార్తికులు సింగా సురేష్ బాబు ,పాస్టర్ సన్నెపోగు ప్రభుదాసు, పులుకూరి కోటేష్,రెవరెండ్ గుంటి బాబురావు, మార్కాపురం బాప్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాకర్ల రాజయ్య, పాస్టర్ యలకపాటి ఆవులయ్య(గాంధీ), పాస్టర్ పులుకూరి దానియేలు, సువార్తీకులు కోడి దానం, దర్శనం ఇమ్మానుయేల్ , గోన మణికుమార్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పది,ఇంటర్,చదివి మధ్యలో నిలిచిన విధ్యార్థులు తిరిగి చదువుకునేందుకు సువర్ణ అవకాశం.!

సార్వత్రిక విద్యా పీఠం ద్వారా ప్రవేశానికి ఆహ్వానం...

కొయ్యూరు ప్రధానోపాధ్యాయులు సిహెచ్" శ్రీనివాసరావు"

**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలుర) కొయ్యూరు సి హెచ్ స్కూల్ (1) లో2026-2027 విద్యా సంవత్సరం నుండి ఏ పి ఓ ఎస్ ఎస్ (ఆంధ్రప్రదేశ్ విద్యా పీఠం ) ద్వారా గతంలో పదవ తరగతి, ఇంటర్ చదివిన విద్యార్థులెవరైన చదువు మధ్యలో మానేసిన వారు తిరిగి చదువుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఒక సదవకాశం కల్పించమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు.ఈ ఏడాది నుండి అందించే వాటిలో పది మరియు ఇంటర్ ఆర్ట్స్ (గ్రూప్ సి ఈ సి మరియు హెచ్ ఈ సి)లలో చేరే వారికి ( చదువు మధ్యలో మానేసిన వారు ) కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ లో ప్రత్యేక అడ్మిషన్లు ప్రార్థిస్తున్నట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను పదవ తరగతిలో చేరే వారికి 100 ఇంటర్ లో చేరే వారికి 40 సీట్లు కేటాయించబడినట్టు హెచ్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం కేంద్రానికి సంబంధించిన కోర్స్ డైరెక్టర్ గా సి హెచ్ స్కూల్ హెచ్ ఎం సి హెచ్ శ్రీనివాసరావు ను నియమించగా, కో డైరెక్టర్ గా ఎం.అప్పలకొండ, అసిస్టెంట్ కో డైరెక్టర్ గా జె. వి ఎస్ గణబాబు లను నియించినట్టు ప్రకటించారు.ఈ కోర్స్ లో నియమితులైయేందుకు ఆసక్తి కలిగి ఉన్న వారు ఎవరైనా ఈ చేరాలని వారు ఉంటే వారు కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ లో ఉన్న ఆయా కమిటీ సభ్యులను సంప్రదించవలసిన ఈ కాంట్రాక్ట్ నెంబర్ల ను ( 9490679505, 9491788834,7702024994 ) గల వారికి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చునని కోర్స్ కో డైరెక్టర్ శ్రీనివాసరావు ఈ ప్రకటనలో తెలిపారు. ఈ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా మంజూరై సర్టిఫికెట్లు పదవ తరగతి మరియు.ఇంటర్మీడియట్ రెగ్యులర్ సర్టిఫికెట్ల తో సమానంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వారు తెలిపారు. అలాగే ఇతర చదువు ప్రవేశాలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. కొయ్యూరు మండలంలోని మరియు ఆపై ఏ ఇతర ప్రాంతాల వారైనా ఈ కోర్సు లో చేర కోరే వారు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగ పేర్చుకోవాలని కోర్స్ డైరెక్టర్ సి హెచ్ స్కూల్ ఒన్ హెచ్ ఎం మరియు కమిటీ డైరెక్టర్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఇక్కడ అడ్మిషన్స్ ప్రారంభం అయినాయని వీటి పూర్తి వివరాలు



తెలుసుకునేందుకు ప్రకటించిన నంబర్ల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. ఓన్ సిటింగ్ లోనే కోర్స్ పూర్తి చేసే ఇలాంటి కోర్స్ అవకాశాలను పది, ఇంటర్ మధ్యలోనే చదువు మానేసిన విద్యార్థులు తమ ప్రయత్నంతో ఈ విధంగా ఇంటి వద్దనే చదువుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోర్స్ డైరెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

## రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం మోపాలి.!!

అధికారుల నిర్లక్ష్యమే అక్రమాలకు అండగా మారిందా.?

**యర్రగొండపాలెం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మెడబలిమి వెంకటేశ్వరరావు మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం:పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (ఞణూ) ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోవడం అత్యంత బాధాకరం మరియు ఆందోళనకరమైన విషయమని ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మెడబలిమి వెంకటేశ్వరరావు మండిపడ్డారు.శనివారం నాడు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో రేషన్ బియ్యం మాఫియా యథేచ్ఛగా చెలరేగుతుండడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని పేదల నోటికాడి అన్నాన్ని దోచుకుని కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం సాగుతున్నా,సంబంధిత శాఖలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు.రేషన్ బియ్యం ప్రభుత్వ గోదాముల నుంచి రేషన్ దుకాణాల వరకు,అక్కడి నుంచి లబ్ధిదారుడి చేతికి చేరే వరకు పౌర సరఫరాల శాఖ,సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్,విజిలెన్స్ విభాగం,జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,జిల్లా పౌర సరఫరాల అధికారి (ఞూ), తహసీల్దార్,రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ నిరంతర పర్యవేక్షణ చేపట్టాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయి.అయినప్పటికీ ఇంత పెద్ద ఎత్తున రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు చేరుతుండటం అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని రేషన్ బియ్యం మాఫియాపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు చేరుతుంటే సంబంధిత బాధ్యులు ఎక్కడని




ప్రశ్నించారు.అక్రమ రవాణాపై చర్యలు లేవు నిర్లక్ష్యంపై ప్రశ్నలు ఎన్నో!రేషన్ బియ్యం దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడు?ఈ ప్రశ్నలకు ప్రభుత్వం,సంబంధిత శాఖలు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు.పర్యవేక్షణలో వైఫల్యమా? లేక అక్రమాలకు రాజకీయ అండదండలు,అధికారుల నిర్లక్ష్యమా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ఈ అంశాలపై ప్రభుత్వం నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని అలాగే పేదల హక్కులను దోచుకుంటున్న రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం మోపాలి.రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.రాజకీయ హోదా,అధికార హోదా అనే తేడా లేకుండా అక్రమాలకు పాల్పడిన వారందరిపై చర్యలు తీసుకోవాలి.విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన,చట్టపరమైన చర్యలు చేపట్టాలి.ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రత్యేక దాడులు నిర్వహించి రేషన్ గోదాములు,రేషన్ దుకాణాలు,రైస్ మిల్లులు, రవాణా వాహనాలు,అక్రమ నిల్వ కేంద్రాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలి.రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలింపులో రాజకీయ అండదండలు లేదా అధికారుల ప్రమేయం ఉందా అనే కోణంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (ాxు)తో విచారణ జరపాలి.ప్రజలకు అందాల్సిన ఒక్క గింజ కూడా దారి మళ్లకుండా డిజిటల్ ట్రాకింగ్,కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలి.ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేలా ప్రభుత్వం తక్షణమే పారదర్శక చర్యలు చేపట్టాలి.పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యాన్ని దోచుకోవడం అంటే పేదల హక్కులను దోచుకోవడమే.రేషన్ బియ్యం మాఫియాను,వారికి అండగా నిలిచే వారిని,విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు.ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం మోపి, బాధ్యులందరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన మెడబలిమి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

## దైవజనుడు నశించిపోతున్న ఆత్మల పట్ల భారము కలిగి జీవించాలి - సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ క్రైస్ట్ చర్చ్- దోర్నాల గ్రామంలో ఏఐసీసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి దైవజనులు పాస్టర్ బి. యన్ అగస్టిన్ ఆధ్వర్యంలో దేవునికి మహిమకరంగా జరిగింది. ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చ్ రెవరెండ్ దుండి డేవిడ్ రాజు వాక్య పరిచర్య చేస్తూ దైవజనుడు పవిత్ర హృదయము కలిగి నశించిపోతున్న ఆత్మల పట్ల భారముతో ప్రార్థన చేస్తూ ప్రేమ కలిగి సమాధాన సువార్తను ప్రకటించాలని తెలియజేయడం జరిగింది.సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ బ్రదర్ సింగా రాజేష్ మాట్లాడుతూ సువార్తికుని రూట్ మ్యాప్ సేవ మాత్రమే అయ్యిుశీడాలని , దేవుడు పిలుచుకున్న పిలుపు ప్రకారం సువార్తికుడు ఇతరులకు బోధిస్తూ సన్మార్గంలో ప్రజలను నడిపించాలని , సువార్తికుడు సమయమనక అసమయమనక సువార్త పరిచర్య చేయాలని మరియు మొదటి స్థానము దేవుని పనికి వెచ్చిస్తూ మరణము వరకు నమ్మకముగా జీవిస్తూ దేవుని ద్వారా భళా నమ్మకమైన మంచి దాసుడా అని సాక్ష్యము పొందాలని తెలియచేయడం జరిగింది. క్రైస్ట్ చర్చి సంఘ కాపరి పాస్టర్ బి.యన్ అగస్టిన్ గారి జన్మదిన సందర్భంగా దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్ మరియు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్, లిటిల్ మాస్టర్ బుట్టి నాజీరైట్ యారో దైవజనులు పాస్టర్ అగస్టిన్ గారిచే కేక్ కటింగ్ చేయించడం జరిగింది. పాస్టర్ బి. యన్ అగస్టిన్ జన్మదినమును పురస్కరించుకొని దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ మరియు ఎర్రగొండపాలెం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ సువార్తికులు బ్రదర్ చాట్ల గంగయ్య గ్రీటింగ్స్ తెలియజేసి నూతముగ అసోసియేషన్ లో జాయిన్ అయినవారికి గుర్తింపు కార్డ్స్ బహుకరించడం జరిగింది. దోర్నాల మండల ఏఐసీసీ అధ్యక్షులు రెవరెండ్ యలకపాటి ప్రేమన్న గారు గ్రీటింగ్స్ తెలియజేసి సేవకుని కుటుంబము కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది.దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ విచ్చేసిన సేవకులందరూ భారతదేశంలోని ప్రజలందరి క్షేమము మరియు ప్రభుత్వములను నడిపిస్తున్న నాయకుల క్షేమము కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది. సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ బ్రదర్ సింగా రాజేష్ మరియు కమిటీ నాయకులు పాస్టర్ అగస్టిన్ ని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మిషనరీ బుట్టి పాల్ స్పర్జన్, జనరల్ సెక్రెటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ ,జాయింట్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ బరిగేల జాన్ ప్రసాద్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సువార్తికులు సింగా సురేష్ బాబు ,పాస్టర్ సన్నెపోగు ప్రభుదాసు, పులుకూరి కోటేష్,రెవరెండ్ గుంటి బాబురావు, మార్కాపురం బాప్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాకర్ల రాజయ్య, పాస్టర్ యలకపాటి ఆవులయ్య(గాంధీ), పాస్టర్ పులుకూరి దానియేలు, సువార్తీకులు కోడి దానం, దర్శనం ఇమ్మానుయేల్ , గోన మణికుమార్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గిరిజన సంక్షేమమే ఎం.వి. రావు ఫౌండేషన్ లక్ష్యం

చంద్రశేఖరపురం గిరిజన కాలనీలో చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ



**కోట మండలం, చంద్రశేఖరపురం, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంతాల్లో నివసించే చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధే ఎం.వి. రావు ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. శనివారం కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరపురం గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 25 మంది గిరిజన విద్యార్థులకు పలకలు, నోటుబుక్కులు, బలపాలు తదితర విద్యా సామగ్రిని గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎం.వి. రావు ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని, విద్య ద్వారా వారి భవిష్యత్తు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ ప్రజలకు చికెన్‌పాక్స్ వంటి అంటువ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా హోమియోపతి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ, ఆగస్టు 2వ తేదీన నెల్లూరులోని రోటరీ క్లబ్ ఆవరణలో నిర్వహించనున్న "స్వాతంత్ర సమరయోధుల పురస్కారాలు--2026" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సుమారు 150 మంది ప్రముఖులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో కళారంగం, సినీ రంగం, నాటక రంగం తదితర విభాగాలకు చెందిన ప్రతిభావంతులకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరపురం గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గడప గడప తెలుగుదేశం పార్టీ విజయం

మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు





**పుల్లల చెరువు ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలం, సతకోడు గ్రామ పరిధిలోని 92, 93 బూతుల్లో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పోట్ల గోవింద్ మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని అన్ని మండలాల. ప్రతి గ్రామ గ్రామాన జరుగుతున్న అభివృద్ధి, ఇంటింటికి అందుతున్న సంక్షేమం ఇందుకు నిదర్శనం అన్నారు . అలాగేతల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఉన్న చదువుకునే ప్రతీ బిడ్డకు రూ.13 వేలు చొప్పున తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. సామాజిక భద్రతా పింఛన్లలో భాగంగా నెల, నెలా రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు అందిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందించడం జరిగిందన్నారు. గుంతలు లేని రహదారులను అభివృద్ధి చేసామన్నారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్ పోట్ల గోవిందు , ఎంపీపీ కందుల వెంకటయ్య , సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య , రెంటపల్లి సుబ్బారెడ్డి , పయ్యావుల ప్రసాద్, గజ్వల్లి భాస్కర్ , శనగ వెంకటేశ్వర రెడ్డి , మెకానిక్ గద్దె వెంకటేశ్వర్లు , సతకోడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర పట్నంలో "ఇంటింటికి సంక్షేమం" - జ్యోతుల నవీన్ చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ



**కాకినాడ జిల్లాజగ్గంపేట, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామంలో జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన అభివృద్ధి నమ్మకం - ఇంటింటికి సంక్షేమం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఆగస్టు 1 శనివారం కావడంతో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీలో పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం అందుతోందని తెలిపారు. జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం గత రెండు సంవత్సరాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు, మౌలిక వసతుల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం డిప్యూటీ ఎండిఓ, నరేంద్ర పట్నం గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, బుర్రి విజయభాస్కర్, బూత్ ఇన్చార్జిలు రామిశెట్టి సత్తిబాబు, ఉంగరాల శివ స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి

రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు





**జగ్గంపేట, కాకినాడ జిల్లా, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పేద, అభాగ్య కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు అన్నారు. శనివారం జగ్గంపేటలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోను, నియోజకవర్గంలోను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేస్తున్నాయని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు, రైతులు, మహిళలు, ఉద్యోగస్తులు అందరినీ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటోందని అన్నారు. నెల మొదటి తేదీ సెలవు దినం అయినా, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వివరించారు. వృద్ధులకురూ.4000,వికలాంగులకు రూ. 6,000, రూ. 10,000, రూ. 15,000,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికిరూ. 10,000, రూ. 15,000 అందిస్తున్నామని అన్నారు.ప్రజలకు ఇంత మేలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఈ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండటం గర్వకారణమని కొత్త కొండబాబు పేర్కొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు అమృతం



**యర్రగొండపాలెం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు మెరుగైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాయి అని పేర్కొన్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచడం తో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు.అందరూ తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపిస్తే తొలి పలుకులు తొలి నడక అందించే శక్తి అంగన్వాడీ సిబ్బందికి ఉందని తెలిపారు.ఆ విధంగా ప్రభుత్వాలు అంగన్వాడీ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.అలాగే ప్రతి గర్భిణీ లబ్ధిదారులు పుట్టిన వెంటనే తల్లి పాలు అందించడం బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని అన్నారు.తల్లి పాలు ఇవ్వడం వలన వివిధ వైరల్ ఇన్ఫెక్షన్స్ లు తొలగిపోతాయని ఆమె ప్రదర్శనగా డెమో ఇచ్చి చూపించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయమ్మ , ప్రసన్న , కాశమ్మ , షార్డ్స్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ మహాలక్ష్మి , ధర్మా నాయక్ , ఆశా వెంకటమ్మ , గర్భవతులు, బాలింతలు , పిల్లలు పాల్గొన్నారు.

# అపూర్వ అభివృద్ధి ఘట్టంలో భాగస్వామినవడం ఒక గొప్ప మధురానుభూతి' : ప్రత్తిపాటి

విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలకు తరలివచ్చిన ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించిన ప్రత్తిపాటి

పదార్థాలు రుచిచూసి బాగున్నాయని నిర్వాహకుల్ని అభినందించిన ప్రత్తిపాటి

ఉత్తరాంధ్రలో గొడ్డలిపార్టీకి భవిష్యత్ లేకుండా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన ప్రత్తిపాటి

విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకల్ని విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో చిరస్మరణీయ మధుర ఘట్టంగా నిలిచిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలు, కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లలో భాగస్వామిని కావడం మాటలకందని ఒక గొప్ప మధురానుభూతి అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.భోగాపురంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లలో భాగంగా గత రెండురోజులు విజయనగరంలో పర్యటించిన ప్రత్తిపాటి, శనివారం ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. టీడీపీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలకు సంపూర్ణ న్యాయం చేసిన ప్రత్తిపాటి.. విజయనగరం నుంచి ప్రారంభోత్సవ వేడుకలకు తరలివచ్చిన వేలమంది ప్రజలకోసం ఏర్పాటు చేసిన భోజన, తాగునీటి సదుపాయాలను, స్థానిక కూటమి నాయకులతో కలిసి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలకు తరలి వచ్చిన మహిళలు, యువకులతో ప్రత్తిపాటి ప్రత్యేకంగా మాట్లాడారు. భోజనం ఎలా ఉందని ప్రశ్నించిన ప్రత్తిపాటి.. వారికి



కొసరి కొసరి ఆహార పదార్థాలు వడ్డించారు. కడుపునిండా తిని, క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. అనంతరం భోజనం రుచి చూసిన ప్రత్తిపాటి బాగుందని, ఉత్తరాంధ్ర వంటకాలతో తమ మనసులు గెలుచుకున్నారని నిర్వాహకుల్ని అభినందించారు. కార్యక్రమానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

### నాడు కేసులు వేస్తామన్నవారు....

నేడు నిస్సిగ్గుగా తమే గొప్పేనంటున్నారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే ప్రజలు భవిష్యత్ లో ఇంతకు రెట్టింపు అభివృద్ధిని చూడవచ్చని, కొందరు అవకాశవాద రాజకీయ నాయకులు, రాష్ట్ర విచ్ఛిన్నం కోసం పనిగట్టుకొని చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ప్రత్తిపాటి హితవుపలికారు. విమానాశ్రయ నిర్మాణాన్ని అడ్డుకుంటాము... కోర్టుల్లో కేసులు వేస్తామని రైతుల్ని రెచ్చగొట్టిన వారు.. ఇప్పుడు నిస్సిగ్గుగా తామే అంతా తమ గొప్పేనని చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్ర వాసులు తమ ప్రాంతంలో గొడ్డలిపార్టీకి భవిష్యత్ లేకుండా చేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటక రంగాలతో మరింత సమర్థంగా అనుసంధానించే కీలక మౌలిక ప్రాజెక్ట్ గా నిలుపుతుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు.





### విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకల విజయవంతం కోసం రేయింబవళ్లు నిద్రాహారాలు లేకుండా పనిచేసిన ప్రతి ఒక్కరికీ, పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా టీడీపీ అధిష్టానం తనకు విజయనగరం బాధ్యతలు అప్పగించిందని, కార్యక్రమం విజయవంతం చేసేందుకు నాకు అన్నివిధాల సహకరించిన కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్టు ఆయన తెలిపారు. ముఖ్యంగా గవర్నర్ అశోక్ గజపతిరాజు వారసురాలు అదితి విజయలక్ష్మి గజపతి రాజు అందించిన ప్రత్యేక సహాయ సహకారాలు ఎప్పటికీ మరువ లేనివని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

# ఆదివాసీ పిల్లలను ప్రధాని కి స్వాగత"ప్రదర్శన వస్తువులు"గా మార్చడం సరికాదు

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ వల్ల ఆదివాసీలకు ఒరిగేదేమీలేదు.

యోగంధ్ర లో గిన్నిస్ బుక్ రికార్డ్ వల్ల ఆదివాసీలకు ఏం సాధించారు?

ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పల నరస

**కొయ్యూరు, (పాడేరు) అల్లూరి జిల్లా ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం పేరుతో 13 వేల మంది గిరిజన బాలికలను ఉత్తరాంధ్ర అడవి ప్రాంతాల నుంచి లాగి, మండుటెండలో గంటల తరబడి నృత్య శిక్షణ పేరుతో బాధపెట్టి, తాగునీరు, భోజనం, మరుగుదొడ్లు, శానిటరీ నాప్‌కిన్లు వంటి కనీస అవసరాలు కూడా ఇవ్వకుండా ఉంచిన ఘటన అమానవీయం, అవమానకరం, నేరం ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు టి అప్పల నరస అన్నారు. శనివారం పాడేరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 150 మంది సామర్థ్యం ఉన్న వసతి కేంద్రాల్లో 300 మందిని కిక్కిరిసి ఉంచి, ఆకలితో, ఉక్కపోతతో, విషపురుగుల భయంతో రాత్రులు గడపాల్సి రావడం --- ఇది పిల్లలపై జరిగిన లినేరపూరిత నిర్లక్ష్యం ఉపాధ్యాయులు సొంత డబ్బుతో నాప్‌కిన్లు కొని ఇవ్వాల్సి రావడం ప్రభుత్వం ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందో



చెబుతోందని అన్నారు ఆదివాసీ పిల్లలను ప్రధానికి స్వాగతం కోసం "ప్రదర్శన వస్తువులు"గా మార్చడం సరికాదు.లిలి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ వల్ల ఆదివాసీలకు ఒరిగేది ఏమీ లేదు. కేవలం ప్రభుత్వ ప్రచారానికి, ఫోటోలకు, రాజకీయ ఆర్భాటానికి వీరిని వాడుకున్నారని విమర్శించారు.ఇది బాలల దోపిడీ. అరకు లో నిర్వహించిన యోగంధ్ర లో గిన్నిస్ బుక్ రికార్డ్ వల్ల ఆదివాసీలకు ఏం సాధించారు?లి కనీసం ఆదివాసీ ప్రజలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయలేదు. ఒకవైపు గిరిజన పిల్లలను ఇలా వాడుకుంటూ, మరోవైపు వారి ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను, చట్టాలను బలహీనపరుస్తూ, జివోనెం.3కి ప్రత్యామ్నాయ జీఓ జారీ చేయాలని, సీఎం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరినా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు 1/70 చట్టం రక్షణ కోసం సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి ఇంకా ఎన్ని రోజులు కావాలి అని ప్రశ్నించారు సంస్కృతిక ప్రదర్శనలతో ఆదివాసీ వ్యతిరేక విధానాల నుంచి దారి మళ్లించే కుట్ర జరుగుతోంది. ఆదివాసీ హక్కులను కాలరాస్తూ, మరోపక్క ఆదివాసీలను ఉద్ధరించినట్లు ప్రచారం చేయడం --- ఇది ద్వంద్వ మోసం అన్నారు ఈ నిర్లక్ష్యానికి, బాలల హక్కుల ఉల్లంఘనకు బాధ్యులైన అధికారులు, నిర్వాహకులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాలల హక్కులు, మానవ హక్కుల ఉల్లంఘన కింద కేసులు నమోదు చేసి, బాధ్యులను శిక్షించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదివాసీ వ్యతిరేక విధానాలపై మేము మరింత ఉధృతంగా పోరాటం సాగిస్తాం. గిరిజన బాలికలు ప్రదర్శన వస్తువులు కాదు. వారు మన భవిష్యత్తు. వారి సంక్షేమం, హక్కులు, గౌరవం రాజకీయ ఆర్భాటం కంటే ముందు ఉండాలి. ప్రభుత్వం వెంటనే బాధిత బాలికలకు న్యాయం చేయాలి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ఇలాంటి ప్రచార దోపిడీని ఆపాలి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ. నిరుద్యోగుల సంఘం నాయకులు ఖర్జ వై కుమార్, భాను సిహెచ్ రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీవన్, కార్తీక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంతాల కృష్ణ,కే రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సహకారంతో కేశవరం ఎస్టీ కాలనీకి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం





**నెల్లూరుజిల్లా కోట మండలం,కేశవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** కోట మండలంలోని కేశవరం ఎస్టీ కాలనీలో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహకారంతో, కోట మండల తహసీల్దార్ జె.జె.రావు పర్యవేక్షణలో, స్థానిక టీడీపీ నాయకుడు చాపల శ్రీనివాస్ చొరవతో కాలనీలో బోర్‌వెల్ తవ్వకం పనులు ప్రారంభించారు. ఎస్టీ కాలనీ ప్రజలు తాగునీటి సమస్యను పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన సహకారం అందించారు. దీంతో సుమారు రూ.5 లక్షల వ్యయంతో బోర్‌వెల్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. తహసీల్దార్ జె.జె.రావు పనులను పరిశీలిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు త్వరితగతిన తాగునీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. స్థానిక టీడీపీ నాయకుడు చాపల శ్రీనివాస్ పనులు వేగంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తూ సమన్వయం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభం కావడం సంతోషకరమని, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, తహసీల్దార్ జె.జె.రావు, టీడీపీ నాయకుడు చాపల శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాపల విష్ణు వి.కోటి కే వెంకటేశ్వర్లు ముత్యాలయ్య సచివాలయం సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జోరువానలో ఇంటింటికీ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో శనివారం జోరువానను సైతం లెక్కచేయకుండా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.వర్షం కురుస్తున్నప్పటికీ పింఛన్ల పంపిణీ ప్రక్రియకు అంతరాయం కలగకుండా కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుద్ధ ఈశ్వరరావు, సుంకర సత్యనారాయణ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లు-ఎమ్మెల్యే సత్యప్రభ

అన్నవరంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ





**శంఖవరం, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మేడిశెట్టి బాబీతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు.వృద్ధులు,వితంతువులు, దివ్యాంగుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకుని పింఛన్ నగదును స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్ సొమ్ము అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.పేదలు,వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని గణనీయంగా పెంచిందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందని వారి వివరాలను పరిశీలించి,సమస్యను పరిష్కరించి అర్హులకు పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని సత్యప్రభ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పర్వత సురేష్,ఏఎంసీ చైర్మన్ బద్ది మణిరామారావు,తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,శంఖవరం మండలం టీడీపీ అధ్యక్షుడు ఈగల దేవుళ్లు,జనసేన మండల అధ్యక్షుడు గాబు సుభాష్,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,అన్నవరం టీడీపీ నాయకులు వీర్ల సూరిబాబు,పసుపులేటి చక్రి,రాజాల చిట్టిబాబు,బొమ్మిడి సత్తిబాబు,పలివెల సతీష్,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,టీడీపీ సీనియర్ నాయకులు కొయ్యా రమణ,కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సప్త శనివారాల వ్రతం





**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం కి చెందిన సాయి ట్రస్ట్ గత ఆరు సంవత్సరాల ప్రతి సంవత్సరం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవం పేరున అనేక వెంకటేస్వర స్వామి వారిని కైంకర్యాలు నిర్వహిస్తున్న విషయం వీధితమే ఈ సంవత్సరం 18వ తేదీ జూలై నెల నుండి సోమనాథ నగర్ లోని కోదండరామ స్వామి దేవాలయంలో సప్త శనివారాల వ్రతం ప్రారంభించి ఈ రోజుకి మూడు వారాలు పూర్తి అయ్యాయని అధ్యక్షుడు డా విజయ్ సాయికుమార్ తెలిపారు. ఏడు వారాలు వ్రతం ఎనిమిదవ వారం వడ్డీ వా రం, 9వ వారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి అర్చకులు నాగరాజు దంపతులు వాణి ఈనాటి నారాయణ సేవాకర్తలు చంద్రకళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది,ఇంటర్,చదివి మధ్యలో నిలిచిన విద్యార్థులు తిరిగి చదువుకునేందుకు సువర్ణ అవకాశం.!

సార్వత్రిక విద్యా పీఠం ద్వారా ప్రవేశానికి ఆహ్వానం...

కొయ్యూరు ప్రధానోపాధ్యాయులు సిహెచ్" శ్రీనివాసరావు"

**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలుర) కొయ్యూరు సి హెచ్ స్కూల్ (1) లో2026-2027 విద్యా సంవత్సరం నుండి ఏ పి ఓ ఎస్ ఎస్ (ఆంధ్రప్రదేశ్ విద్యా పీఠం ) ద్వారా గతంలో పదవ తరగతి, ఇంటర్ చదివిన విద్యార్థులెవరైన చదువు మధ్యలో మానేసిన వారు తిరిగి చదువుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఒక సదవకాశం కల్పించమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు.ఈ ఏడాది నుండి అందించే వాటిలో పది మరియు ఇంటర్ ఆర్ట్స్ గ్రూప్ సి ఈ సి మరియు హెచ్ ఈ సి)లలో చేరే వారికి ( చదువు మధ్యలో మానేసిన వారు ) కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ లో ప్రత్యేక అడ్మిషన్లు ప్రార్థిస్తున్నట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను పదవ తరగతిలో చేరే వారికి 100 ఇంటర్ లో చేరే వారికి 40 సీట్లు కేటాయించబడినట్టు హెచ్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం కేంద్రానికి సంబంధించిన కోర్స్



డైరెక్టర్ గా సి హెచ్ స్కూల్ హెచ్ ఎం సి హెచ్ శ్రీనివాసరావు ను నియమించగా, కో డైరెక్టర్ గా ఎం.అప్పలకొండ, అసిస్టెంట్ కో డైరెక్టర్ గా జె. వి ఎస్ గణబాబు లను నియించినట్టు ప్రకటించారు.ఈ కోర్స్ లో నియమితులైయేందుకు ఆసక్తి కలిగి ఉన్న వారు ఎవరైనా ఈ చేరాలని వారు ఉంటే వారు కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ లో ఉన్న ఆయా కమిటీ సభ్యులను సంప్రదించవలసిన ఈ కాంట్రాక్ట్ నెంబర్ల ను ( 9490679505, 9491788834,7702024994 ) గల వారికి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చునని కోర్స్ కో డైరెక్టర్ శ్రీనివాసరావు ఈ ప్రకటనలో తెలిపారు. ఈ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా మంజూరై సర్టిఫికెట్లు పదవ తరగతి మరియు.ఇంటర్మీడియట్ రెగ్యులర్ సర్టిఫికెట్ల తో సమానంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వారు తెలిపారు. అలాగే ఇతర చదువు ప్రవేశాలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. కొయ్యూరు మండలంలోని మరియు ఆపై ఏ ఇతర ప్రాంతాల వారైనా ఈ కోర్సు లో చేర కోరే వారు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగ పేర్చుకోవాలని కోర్స్ డైరెక్టర్ సి హెచ్ స్కూల్ ఒన్ హెచ్ ఎం మరియు కమిటీ డైరెక్టర్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఇక్కడ అడ్మిషన్స్ ప్రారంభం అయినాయని వీటి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రకటించిన నంబర్ల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. ఓన్ సిటింగ్ లోనే కోర్స్ పూర్తి చేసే ఇలాంటి కోర్స్ అవకాశాలను పది, ఇంటర్ మధ్యలోనే చదువు మానేసిన విద్యార్థులు తమ ప్రయత్నంతో ఈ విధంగా ఇంటి వద్దనే చదువుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోర్స్ డైరెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

# మూగజీవాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం...!

**నల్లగొండ జిల్లా ఈఎంఈ ప్రదీప్**

**1962 సంచార పశువైద్య వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు**

**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని మూగజీవాలకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు ఈ ఉచిత 1962 సంచార పశువైద్య సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని నల్లగొండ జిల్లా ఈఎంఈ ప్రదీప్ కోరారు.. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం కేంద్రంలో మంగళవారం నాడు జిల్లాలోని 1962 సంచార పశు వైద్యశాల (అంబులెన్స్) వాహనాన్ని జిల్లా ఈఎంఈ ప్రదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ తనిఖీలో భాగంగా వాహనంలో అందుబాటులో ఉన్న పశు వైద్య పరికరాలు, అత్యవసర మూగజీవాల మందుల నిల్వలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు..అనంతరం పశువులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలు, అత్యవసర సమయాల్లో స్పందిస్తున్న తీరు గురించి అక్కడే ఉన్న పశువైద్యులు డాక్టర్ మహీధర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఈఎంఈ ప్రదీప్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017వ సంవత్సరంలో మూగజీవాల అత్యవసర వైద్య సేవల కోసం '1962 సంచార పశు వైద్యశాల' సేవలను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని గుర్తుచేశారు..ఈ అంబులెన్స్ సేవల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పశువులకు, మూగజీవాలకు సకాలంలో ప్రాథమిక చికిత్స అందడమే కాకుండా, ఎన్నో ప్రాణాలు కాపాడబడుతున్నాయని తెలిపారు..ఈ సేవలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా, వేగవంతంగా అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు..వ్యవసాయదారులు తమ పశువులకు ఏదైనా ప్రమాదం జరిగినా లేదా ఆకస్మిక అనారోగ్యానికి గురైనా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1962కు సమాచారం అందించాలని, ఈ అవకాశాన్ని నల్లగొండ జిల్లా రైతాంగమంతా ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు..ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో అంబులెన్స్ పైలట్ కురుపాటి లింగస్వామి, హెల్పర్ చిరంజీవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు..




# ఆగస్టు 7న బెంగళూరులో జరగనున్న జాతీయ ఓబీసీ మహాసభలు విజయవంతం చేయాలి...!

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో బీసీ యువజన సంఘం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది..బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత చంద్రశేఖర్ గౌడ్, చండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత-వెంకటేష్ యాదవ్, ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం...దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్, బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్, దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ఓబీసీ కుల గణనను తప్పనిసరిగా చేపట్టాలి..మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించాలి..జనాభా నిష్పత్తి ప్రకారం ఓబీసీలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి..పార్లమెంట్, అసెంబ్లీలు మరియు ఇతర చట్టసభల్లో ఓబీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాజకీయ రిజర్వేషన్లను అమలు చేయాలి..ఓబీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగబద్ధమైన అవకాశాల కోసం జరుగుతున్న ఈ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లాలోని విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు బీసీ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం విద్యార్థి సంఘం పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నలపరాజు రామలింగం, పుల్లెంల గ్రామ సర్పంచ్ ముక్కలమల వెంకన్న, చండూరు మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ-శ్రీనివాసులు, చండూరు మున్సిపాలిటీ కో-ఆప్షన్ కల్లెట్ల చంద్రకళ-మారయ్య, దోటి వెంకన్న, అందరిక పరమేష్, రామకృష్ణ, బోడ కిరణ్, దోటి చంద్రశేఖర్, మారగోని శివ తదితరులు పాల్గొన్నారు...




# తల్లి పాలు బిడ్డకు అమృతం: సూపర్వైజర్ కె.వి. సుబ్బమ్మ

నాయుడుపాలెం అంగన్వాడీలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

గర్భిణులు,బాలింతలకు తల్లి పాల ప్రాధాన్యంపై అవగాహన



**పుల్లలచెరువు ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కె.వి. సుబ్బమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు మెరుగైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని ఆమె తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, చిన్నారులకు తొలి పలుకులు, తొలి నడక నేర్పించేలా అంగన్వాడీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు.ప్రతి గర్భిణి ప్రసవం అనంతరం నవజాత శిశువుకు వెంటనే తల్లి పాలు ఇవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఆమె సూచించారు. తల్లి పాల వల్ల వివిధ వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి శిశువుకు రక్షణ లభిస్తుందని పేర్కొంటూ ప్రత్యక్షంగా డెమో ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయమ్మ, ప్రసన్న, కాశమ్మ, షార్డ్స్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ మహాలక్ష్మి, ధర్మా నాయక్, ఆశా కార్యకర్త వెంకటమ్మతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# 5 సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్ఐ పవన్ కుమార్



**మాచవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండల పరిధిలోని ఇటీవల కాలంలో సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు శనివారం మాచవరం పోలీస్ స్టేషన్ లో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో 5 సెల్ ఫోన్ లను బాధితులకు అందజేశారు. సెల్ఫోన్ పోయిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎవఅతీ పోర్టల్ ద్వారా సెల్ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ట్రేస్ చేసి ఈ మొబైల్స్ ను రికవరీ చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా సెల్ఫోన్ బాధితులు ఎస్సై పవన్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వైపాలెం ప్రభుత్వ వైద్యశాలలో ఈనెల 12న ఉచిత క్యాన్సర్ పరీక్షల మెగా శిబిరం

అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోండి

హెచ్‌సీజీ ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సేవలు

మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా పిలుపు






**పుల్లల చెరువు ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు ఊరటనిచ్చే శుభవార్త. ఈనెల 12వ తేదీన యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఒంగోలులోని హెచ్‌సీజీ ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ మరియు వైద్య పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా అన్నారు.శనివారం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో డాక్టర్ దేవర యదిద్యా చేతుల మీదుగా శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని అనుమానం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా శిబిరానికి వచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే చికిత్స సులభంగా అందుతుందని తెలిపారు.

శిబిరంలో అందించే సేవలు

ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

క్లినికల్ రొమ్ము పరీక్షలు

స్వయంగా రొమ్ము పరీక్ష చేసుకునే విధానంపై శిక్షణ వృషణాల పరీక్షలు

స్వీయ వృషణాల పరీక్ష విధానంపై మార్గదర్శకత్వం

యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ దేవర యదిద్యా కోరారు.కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులతో పాటు హెచ్‌సీజీ ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఒంగోలు సీఓఓ వి.ఎన్.ఆర్.ఎన్. మూర్తి, సేల్స్ హెడ్ బి. సురేష్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ ఎస్. మేహర్ కుమార్ తోపాటు ఎగ్జిక్యూటివ్ రాజేష్ పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు కి సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అందే గణేష్ ను శనివారం మండల కేంద్రానికి చెందిన లక్ష్మీనరసింహ సిండికేట్ సభ్యులు సన్మానించారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్లను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ సిండికేట్ అధ్యక్షుడు చెరుకు భూమేష్, ప్రతినిధులు చింతల నర్సింలు, కైరం కొండ రవి, శ్రీనివాస్, మెడికల్ శ్రీనివాస్, రమేష్, బత్తిని బాబు తదితరులు ఉన్నారు.

# వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన : కొమ్ము గణేష్...!

రైతులకు సాగునీరు అందించాలి : కొమ్ము గణేష్...



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ స్థానిక మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా కొమ్ము గణేష్ మాట్లాడుతూ...వెల్మకన్నె ఫీడర్ ఛానల్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో పరిసర గ్రామాలైన కొండాపురం, పుల్లెంల, బొడంగిపర్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు..సాగునీరు అందక వేల ఎకరాల వ్యవసాయ భూములు బీడుగా మారే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు..బోర్‌వెల్లపై ఆధారపడుతున్న రైతులు పెరుగుతున్న విద్యుత్ ఖర్చులు, భూగర్భ జలాల క్షీణతతో తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు..రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, సాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డిని కోరారు..దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు..రైతుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ప్రజలతో కలిసి ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉంటానని కొమ్ము గణేష్ స్పష్టం చేశారు, రైతుల ప్రయోజనాలను కాపాడే వరకు తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు....

# ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ కార్యకర్తల కృషి అభినందనీయం...

ఎస్ ఐ ఆర్ ప్రక్రియ విజయవంతం..

మహమ్మద్ ఇలియాస్ అలీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ నాయకత్వంలో, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో కామారెడ్డి నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడం కార్యకర్తలను శనివారం అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే పునాది. ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా ఇంటింటికీ వెళ్లి ఎంతో బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియను దాదాపు 100 శాతం విజయవంతం చేసిన అన్ని బి ఎల్ ఓలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు,, బూత్ స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి మార్గదర్శకులైన మహమ్మద్ అలీ షబ్బీర్ కి ఏలే మల్లికార్జున్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తోందనీ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ అలీ , జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, చైర్మన్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బి ఎల్ ఓ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు అశోక్



**వెల్దుర్తి,జులై 01 (అఖండ భూమి) :** రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను వెల్దుర్తి మండల వడ్డెర సంఘం నాయకులు వడ్డే అశోక్ కుమార్ కర్నూలు జిల్లా, పత్తికొండ పర్యటనలో మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డెర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, రాబోవు స్థానిక ఎన్నికల్లో వడ్డెరలకు అవకాశం కల్పించాలని వడ్డే అశోక్ కుమార్ మంత్రి లోకేష్ ను కోరగా సానుకూలంగా స్పందించారు. ఇదే విషయమై పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సైతం హామీ ఇచ్చారు.

# మాచవరం ఆరోగ్య కేంద్రానికి 80000 పేపర్ మరియు బయో కవర్స్ పంపిణి






**మాచవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సొంత ఖర్చులతో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారికి అందజేసిన మెడిసిన్ ను పేపర్ కవర్స్ మరియు బయో కవర్స్ ద్వారా అందజేసే విధంగా ఏర్పాటు చేశారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అన్వేష్ అన్నారు శనివారం మాచవరం మండలం టిడిపి నాయకులు పేపర్ మరియు బయో కవర్స్ ను హాస్పిటల్కు అందజేశారు ఇవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని సీనియర్ టిడిపి నాయకులు కొల్లి కృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా టిడిపి నాయకులు లగవరపు వెంకటేశ్వర్లు సయ్యద్ అబ్దుల్లా మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు సొసైటీ అధ్యక్షులు పసుపులేటి పూర్ణయ్య పుసులూరి రామయ్య శౌరి బాబు రామయ్య తదితర టిడిపి నాయకులు ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు

అఖండ భూమి

ఆదివారం 02- 08 - 2026

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** స్థానిక 50వ వార్డులో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కాశి నవీన్ కుమార్ గారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హుల జీవితాల్లో ప్రభుత్వం భరోసా నింపుతోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా వేగంగా పయనిస్తోందన్నారు. నేడు ప్రారంభమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రతో పాటు యావత్ ఆంధ్రప్రదేశ్‌కు అభివృద్ధికి నూతన ద్వారాలు తెరిచిందని అన్నారు. ఈ విమానాశ్రయం రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధి, పర్యాటక రంగాలకు విశేష ఊతమివ్వడంతో పాటు ప్రపంచంతో ఆంధ్రప్రదేశ్‌ను మరింత అనుసంధానం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష. సిడిపిఓ రాజేశ్వరి



**మాచవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష అని తల్లిపాలు ఇవ్వటం వల్ల బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పిడుగురాళ్ల ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మాచవరం మండలం చెన్నయ్యపాలెం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నారులకు సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందజేసి వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు అలాగే బాల్య వివాహాలను నిర్మూలించాలని బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిపాలు వలన కలిగే పోషకాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కోటేశ్వరి అంగన్వాడీ కార్యకర్తలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. ముందుగా ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

## 50 శాతం రాయితీపై పాడి రైతులకు దానా బస్తాలు పంపిణీ. పశువైద్యాధికారి వెంకటేశ్వరరావు



**మాచవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై దాన బస్తాలు పంపిణీ చేస్తున్నామని మాచవరం పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో 48 బస్తాల పశువుల దానాలు పాడి రైతులకు పంపిణీ చేశారు. మండలంలోని పాడి పరిశ్రమ నిర్వహించే రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ వెంకటేశ్వర సూచించారు ఈ కార్యక్రమంలో కొత్తపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాజీ టిడిపి కన్వీనర్ మునగాల సాంబయ్య పాడి రైతులు పాల్గొన్నారు

## మాచవరం మండలంలో 93 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ. డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్



**మాచవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 93% పంపిణీ చేసినట్లు మాచవరం మండల డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ శనివారం తెలిపారు. ఉదయం నుండి ఆయా గ్రామాల్లో సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా నేరుగా లబ్ధిదారులకు వద్దకు వెళ్లి వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లను పంపిణీ చేశారు. మిగిలిన వారికి ఆదివారం కూడా ఈ పెన్షన్ పంపిణీ చేస్తామని డిప్యూటీ ఎండిఓ ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## గొలుగొండలో ఘనంగా ప్రారంభమైన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

-తొలి ఆరు నెలలు తల్లిపాలే శిశువులకు సంపూర్ణ ఆహారమని అవగాహన

-అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, ఐసీడీఎస్ సిబ్బంది విస్తృతంగా పాల్గొనడం



**గొలుగొండ ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 01 నుంచి 07వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గొలుగొండ అంగన్‌వాడీ కేంద్రం-1, సీహెచ్ ఎర్రవరం, ఎఎల్ పురం కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతతో పాటు పుట్టిన శిశువులకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించారు. తల్లి ఆరోగ్యం, శిశువు ఎదుగుదల, పోషణలో తల్లిపాల పాత్ర అత్యంత కీలకమని అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సిబ్బంది రాఘవ, జ్యోతి, చిన్నారి, అంగన్‌వాడీ టీచర్లు భ్రమరాంబ, మంగ, సత్యవతి, అంగన్‌వాడీ ఆయాలు రమణమ్మ, లోవలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో హాజరైన చిన్నారుల తల్లులు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన పొందారు.

## మాచవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం




**మాచవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలో ఆదివారం ఉచిత మెగా సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్ఎంపీ డాక్టర్ల పిడుగురాళ్ల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మన్మధరావు శనివారం తెలిపారు. మాచవరం లోని స్కాలర్స్ విద్యాసంస్థల ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం అవుతుంది అన్నారు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు ఏషియన్ హాస్పిటల్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఈ వైద్య శిబిరానికి డాక్టర్ త్రివేణి ప్రముఖ సంతాన సాఫల్య వైద్య హాజరవుతారన్నారు

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ



**నాతవరం ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జులై 27న ప్రారంభించడం జరిగింది . నాతవరం మండలంలో గల 65 బూతులలో గల బిఎల్ఓ 2 లు తో పాటు గ్రామపంచాయతీలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు యువత పాల్గొని గడిచిన రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం కొరకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇచ్చి వివరించాలని రోజుకు 30 ఇళ్లను సందర్శించాలని ఆయన తెలిపారు

## తుదిదశకు 50 ఎంఎల్‌డీ ఎస్టీపీ ప్లాంట్.. గోదావరి కాలుష్య నివారణకు కీలక అడుగు

పుష్కరాల నాటికి స్వచ్ఛమైన గోదావరి లక్ష్యంగా పనులు వేగవంతం



**రాజమహేంద్రవరం, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర గోదావరి నదిని కాలుష్య రహితంగా మార్చే దిశగా రాజమహేంద్రవరం నగరంలో నిర్మిస్తున్న 50.6 ఎంఎల్‌డీ సామర్థ్యంతో కూడిన సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) పనులు తుదిదశకు చేరుకున్నాయి. హుకుంపేట సమీపంలో రూ.95 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ టి.కె. విశ్వేశ్వర రెడ్డి శనివారం సమితి సభ్యులు, మీడియా ప్రతినిధులతో కలిసి సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిని కాలుష్యం నుంచి రక్షించాలనే లక్ష్యంతో తాను 46 రోజుల పాటు చేసిన నిరవధిక నిరాహార దీక్ష ఫలితంగానే ఈ ఎస్టీపీ ప్రాజెక్టు సాకారమైందని పేర్కొన్నారు. ఆ సమయంలో పర్యావరణవేత్త రాజేంద్ర సింగ్ పరిశీలన అనంతరం కేంద్రానికి నివేదిక అందజేయడంతో నమామి గంగే పథకం కింద రూ.54 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.34 కోట్లు, మున్సిపల్ కార్పొరేషన్ మరో రూ.7 కోట్లు సమకూర్చడంతో మొత్తం రూ.95 కోట్లతో 2024 ఫిబ్రవరిలో పనులు ప్రారంభమైనట్లు వివరించారు. రెండేళ్లలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్లాంట్ నిర్మాణం పూర్తై ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుతున్నారని చెప్పారు. ఇప్పటికే నగరంలో 30 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మరో ఎస్టీపీ పనిచేస్తుండగా, కొత్త ప్లాంట్ అందుబాటులోకి రావడంతో నగర మురుగునీటి శుద్ధి సామర్థ్యం మరింత పెరుగుతుందని తెలిపారు.

### వచ్చే నెల నుంచి శుద్ధి ప్రక్రియ ప్రారంభం

వచ్చే నెల నుంచి ప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభించి నగరంలోని మురుగు కాలువల నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేస్తారని విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. శుద్ధి చేసిన నీటిని ధవళేశ్వరం సమీపంలో గోదావరిలో విడుదల చేయడంతో పాటు, శుద్ధి ప్రక్రియలో వచ్చే ఘన వ్యర్థాలను ఎరువులుగా మార్చి కడియం నర్సరీలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. దీంతో నగరంలో మురుగునీటి సమస్య గణనీయంగా తగ్గే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు.

### పేపర్ మిల్లు, సెప్టిక్ ట్యాంకుల కాలుష్యంపై ఆందోళన

ఎస్టీపీ ఏర్పాటుతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని, పేపర్ మిల్లు నుంచి విడుదలవుతున్న వ్యర్థాలు, సెప్టిక్ ట్యాంకుల ద్వారా గోదావరిలో చేరుతున్న మలమూత్ర కాలుష్యాన్ని కూడా అరికట్టాల్సిన అవసరం ఉందని విశ్వేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. గతంలో 10 టన్నుల సామర్థ్యం ఉన్న సమయంలో ఏర్పాటు చేసిన శుద్ధి వ్యవస్థనే ఇప్పటికీ కొనసాగిస్తుండగా, ప్రస్తుతం మిల్లు సామర్థ్యం 600 టన్నులకు పెరిగినా అందుకు అనుగుణంగా శుద్ధి సదుపాయాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఫలితంగా వ్యర్థాలు గోదావరిలో కలుస్తూ కాలుష్యానికి కారణమవుతున్నాయని పేర్కొన్నారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి నదిని పూర్తిగా కాలుష్యరహితంగా మార్చేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని, భక్తులు ఎలాంటి ఆందోళన లేకుండా గోదావరిలో స్నానం చేసే పరిస్థితులు కల్పించాలని ఆయన కోరారు.

### సెప్టెంబర్ నుంచి ట్రయల్ రన్

సైట్ ఇంజనీర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి ఎస్టీపీ ప్లాంట్‌లో ట్రయల్ రన్ ప్రారంభమవుతుందని తెలిపారు. మూడు నెలలపాటు పరీక్షల అనంతరం ప్లాంట్ పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలందిస్తుందని చెప్పారు. అత్యాధునిక ఆటోమేటిక్ సాంకేతికతతో ప్లాంట్‌ను నిర్మించామని, మురుగునీటి శుద్ధి ప్రక్రియ సమర్థవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని వివరించారు. కార్యక్రమంలో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిచయంతో కూడిన, పత్రికా ప్రచురణకు అనువైన కథనం ఇది

మార్గాని మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

1,500 మంది నిరుద్యోగ యువత హాజరు.. 350 మందికి ఉద్యోగాలు

10 వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మార్గాని భరత్ రామ్




**రాజమహేంద్రవరం, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని మంజీరా కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాలో 1,500 మంది యువత హాజరుకాగా, తొలి విడతలో 350 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మరో 450 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక జాబితా సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు హాజరై ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, ఈ ఏడాది నిర్వహిస్తున్న మూడో మెగా జాబ్ మేళా ఇదేనని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో కనీసం 10 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా నిరంతరంగా జాబ్ మేళాలు నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. జెన్-జీ యువత ప్రాధాన్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని, వారికి సరైన అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ఉద్యోగం వచ్చినా రాకపోయినా జాబ్ మేళాల్లో పాల్గొనడం యువతకు విలువైన అనుభవంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై విమర్శలు కూడా చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్, డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, యువత భవిష్యత్తుతో ఆటలాడే విధానాలు ఆందోళనకరమన్నారు. ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తున్నాయని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో రాజమహేంద్రవరం నగరంలో కంబాల చెరువు పార్కు, గ్లో గార్డెన్, ఓపెన్ ఎయిర్ థియేటర్, హ్యాపీ స్ట్రీట్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ, అధికారంలో లేకపోయినా యువత కోసం మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్న మార్గాని భరత్ రామ్‌ను అభినందించారు. ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో రాజమహేంద్రవరం అభివృద్ధికి, ముఖ్యంగా మోరంపూడి ఫ్లైఓవర్ వంటి కీలక ప్రాజెక్టులకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. యువతకు చదువుకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రతి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని సూచించారు. జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన కంపెనీల ప్రతినిధులకు మార్గాని భరత్ రామ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ సంఘాల జేఏసీ గౌరవాధ్యక్షుడు మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, తలారి వెంకట్రావు, వైఎస్సార్‌సీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గుడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో ఘనంగా ముద్రగడ సంస్మరణ సభ

--జనసంద్రంగా మారిన కిర్లంపూడి..

--అభిమాన నేతకు ఘన నివాళి

--కాపు ఉద్యమ నేతే కాదు..గొప్ప సామాజిక ఉద్యమకారుడు

--కాకినాడ జిల్లాకు ముద్రగడ పేరు పెట్టాలని కోరిన పలువురు ప్రముఖులు






**కిర్లంపూడి,ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభ శనివారం కిర్లంపూడిలో ఘనంగా నిర్వహించారు.కాపు జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నేతృత్వంలో,మాజీ మంత్రి తోట నరసింహం అధ్యక్షతన జరిగిన ఈ సభకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముద్రగడ అభిమానులు,కాపు జేఏసీ నాయకులు,వివిధ పార్టీల నాయకులు భారీగా తరలిరావడంతో కిర్లంపూడి జనసంద్రంగా మారింది.ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సభను మాజీ మంత్రి తోట నరసింహం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.రాజ్యసభ సభ్యుడు వై విసుబ్బారెడ్డి,మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ,దాడిశెట్టి రాజా,అంబటి రాంబాబు,కొట్టు సత్యనారాయణ,కురసాల కన్నబాబు,తానేటి వనిత,గుడివాడ అమర్నాథ్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,పేర్ని నాని,గొల్లపల్లి సూర్యారావు,శాసనమండలి సభ్యుడు తోట త్రిమూర్తులు,మాజీ ఎమ్మెల్యేలు నాగులపల్లి ధనలక్ష్మి, జ్యోతుల చంటిబాబు,జక్కంపూడి రాజా,ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి,కరణం ధర్మశ్రీ, పెద్దాపురం వైసిపి ఇన్చార్జ్ దవులూరి దొరబాబు,జక్కంపూడి విజయలక్ష్మి,తలశిల రఘురామ్,అంబటి మురళీ,మాజీ ఎంపీలు వంగా గీత,మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి,నాయకులు దాట్ల సూర్యనారాయణరాజు,ఒమ్మి రఘురామ్,చింతలపూడి వెంకటరామయ్య,తోట రాంజీ, బదిరెడ్డి గోవిందు,జున్నూరి రామారావు,గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,గొల్లపల్లి సురేష్,రామిశెట్టి నాని,గౌతు స్వామి,అడపా సోమేష్,బుద్ధ గణేష్ తదితరులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు,వివిధ పార్టీల నాయకులు సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కాపు జాతి అభివృద్ధి,పేద ప్రజల అభ్యున్నతి కోసం తన రాజకీయ భవిష్యత్తును సైతం తృణప్రాయంగా వదిలిపెట్టి పోరాడిన గొప్ప ఉద్యమ యోధుడు ముద్రగడ పద్మనాభం అన్నారు.ముద్రగడ కేవలం కాపు ఉద్యమ నేత మాత్రమే కాదని,గొప్ప సామాజిక ఉద్యమకారుడని కొనియాడారు.దేశ చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచే విధంగా కిర్లంపూడి కాపుల వీధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ఘనత ముద్రగడకే దక్కుతుందని పేర్కొన్నారు.కాపు కార్పొరేషన్ ఏర్పాటు,కాపులకు రుణాల వంటి అంశాలు ముద్రగడ ఉద్యమాల ఫలితంగానే సాధ్యమయ్యాయని పలువురు పేర్కొన్నారు.ముద్రగడ కాపు ఉద్యమం చేయకపోయి ఉంటే కాపు జాతి పరిస్థితి మరోలా ఉండేదని, ఆయన లేని లోటు కాపు జాతికే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటని అన్నారు.ముద్రగడ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు.ముద్రగడ కుటుంబ సభ్యులు పద్మావతి,కుమారులు ముద్రగడ బాలు,ముద్రగడ గిరిబాబుకు నాయకులు,అభిమానులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ముద్రగడ కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లాకు ముద్రగడ పద్మనాభం పేరు పెట్టాలని పలువురు నాయకులు, అభిమానులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణు,కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు,ఆకుల రామకృష్ణ,తుమ్మలపల్లి రమేష్,కల్వకొలను తాతాజీ,ఆరేటి ప్రకాష్,తోట రామకృష్ణ,తోట రాజీవ్,చినమిల్లి వెంకటరాయుడు,అడ్వకేట్ రజని తదితరులతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు కాపు జేఏసీ నాయకులు,అధిక సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.సంస్మరణ సభకు హాజరైన వారికి భోజన ఏర్పాట్లు చేశారు.ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముద్రగడ అనుచరులు,అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.భారీగా తరలివచ్చిన జనంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జగ్గంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.తిరుపతిరావు ఆధ్వర్యంలో, కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

## జోరువానలో ఇంటింటికీ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం,అఖండభూమి న్యూస్ ఆగస్టు 1):** మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో శనివారం జోరువానను సైతం లెక్కచేయకుండా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.వర్షం కురుస్తున్నప్పటికీ పింఛన్ల పంపిణీ ప్రక్రియకు అంతరాయం కలగకుండా కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుద్ధ ఈశ్వరరావు, సుంకర సత్యనారాయణ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జోగుంపేట లో పాఠశాల మంజూరు అయ్యేలా చూడండి!

ఎంపీపీ కి వినతి పత్రం అందిస్తున్న జోగుంపేట గ్రామస్తులు



**కొయ్యూరు, ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** తమ గ్రామంలో 26 మంది చదువుకునే విద్యార్థులు ఉన్నా పాఠశాల లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రాజేంద్రపాలెం పంచాయితీ జోగంపేట (పి.వి .టి.జి ) గ్రామమైన తమకు పాఠశాల మంజూరు చేయాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంఈఓ సింహాచలం ద్వారా ఎంపీపీని కలిసిన గ్రామస్తులు ఇలా వివరించారు. మా గ్రామంలో చదువుకునే విద్యార్థులు 26 మంది ఉన్నారని వారు మా గ్రామంలో పాఠశాల లేక పక్క గ్రామమైన సోలాబ్ సుమారు నాలుగు కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి చదువుకునే పరిస్థితి నెలకొన్నందున, విద్యార్థులు నడిచి వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఎంపీపీ సానుకూలంగా స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జోగుంపేట గ్రామస్తులు ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆస్పత్రికే వెళ్లి పింఛన్ అందజేసిన వెటర్నరీ అసిస్టెంట్ అనూష

-బ్రెయిన్ స్ట్రోక్‌తో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న లబ్ధిదారుడికి మానవతా సేవ

-సేవాభావాన్ని అభినందించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు



**గొలుగొండ ఆగస్టు 01 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామానికి చెందిన లంక దేముడు బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)లో చికిత్స పొందుతున్నారు. గ్రామానికి వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ తీసుకునే పరిస్థితి లేకపోవడంతో, పప్పుశెట్టిపాలెం స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డులో విధులు నిర్వహిస్తున్న పశు సంవర్ధక సహాయకులు(వెటర్నరీ అసిస్టెంట్ ) అనూష స్వయంగా కేజీహెచ్‌కు వెళ్లి లబ్ధిదారుడికి పింఛన్ అందజేశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్న వ్యక్తి వద్దకే వెళ్లి పింఛన్ అందించడం పట్ల లంక దేముడు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సేవాభావంతో స్పందించిన వెటర్నరీ అసిస్టెంట్ అనూషను కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు అభినందిస్తూ, ప్రజల పట్ల ఇలాంటి మానవతా దృక్పథంతో అధికారులు సేవలందించడం ఆదర్శప్రాయమని కొనియాడారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559